



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 6, ఆగస్టు, 2025




# డుమ్మా టీచర్లకు చెక్..

- పాఠశాలలో ఉపాధ్యాయులకు ఫేస్ రికగ్నేషన్ యాప్
- హాజరు పక్కాగా ఉండేలా విద్యాశాఖ చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అడుగులు
- ముఖ హాజరుతో ఉపాధ్యాయులకు పెరుగునున్న జవాబుదారీతనం

**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) -** పాఠశాలలకు రాకుండా విద్యార్థులకు పాఠాలు బోధించకుండా విధులకు గైరావుతున్నా ఉపాధ్యాయులను గడిలో పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఉపాధ్యాయుల హాజర శాతం పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందుకోసం ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ నుంచి జిల్లా విద్యాశాఖల అధికారులకు ఆదేశాలు అందాయి. విద్యాశాఖ కార్యాలయాల్లో ఉద్యోగులు పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించే విధంగా హాజరును వారే నేరుగా ఆన్లైన్లో నమోదు చేసుకునేలా యాప్ ను తీసుకొచ్చింది. 2వ పేజీలో...



## తిరుమలయపాలెం మండలం అభివృద్ధికి రూ.77 కోట్ల 50 లక్షలకుపైగా నిధులు మంజూరు

- 46 కోట్లతో తిరుమలాయపాలెం మండలంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు
- మండలంలో ఉన్న ఆసుపత్రి 50 పడకలకు అప్ గ్రేడ్
- తిరుమలాయపాలెంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్., కల్యాణ లక్ష్మీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం బ్యూరో/తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ ఆగస్టు -05 :** తిరుమలాయపాలెం మండలం అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షల పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం తిరుమలాయపాలెంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్., కల్యాణ లక్ష్మీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను అందజేసారు. 2వ పేజీలో...




## అవి పనికిమాలిన గ్రూపులట!

- ఒకేషనల్ గ్రూపులను చిన్నచూపు చూస్తున్న ప్రిన్సిపాల్
- జనరల్ గ్రూపుల్లో ఉన్నదేంటి ఒకేషనల్ లో లేనిదేంటి?
- కళాశాల ప్రతిష్టను కాపాడుతున్న ఒకేషనల్ కోర్సులు
- అధ్యాపకుల మనోభావాలను దెబ్బతీస్తున్న ప్రిన్సిపాల్
- కళాశాలలో వర్గపోరు తేటతెల్లం



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** ఒకేషనల్ గ్రూపులు పనికిమాలిన గ్రూపులట అందులో చేరితే భవిష్యత్తు ఉండదట.. ఈ మాటలు అన్నది ఒక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ కావడం గమనార్హం. ప్రభుత్వ కళాశాలలో నూతన విద్యార్థుల ప్రవేశాల శాతాన్ని పెంచవలసిన కళాశాల ప్రిన్సిపల్ అందుకు విరుద్ధంగా కళాశాలలో ఉన్న ఒకేషనల్ గ్రూపులను పనికిమాలినవిగా వ్యాఖ్యలు చేయడం ఆ గ్రూపులలో చదువుతున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా అయోమయానికి గురిచేసింది. దీనికి తోడు ప్రిన్సిపల్ వ్యాఖ్యలు వృత్తివిద్యా కోర్సులను బోధించే అధ్యాపకుల మనోభావాలను కూడా దెబ్బతీశాయి. 2వ పేజీలో...



## వేర్వేరు చెక్ బౌన్స్ కేసుల్లో ఇద్దరికీ జైలు శిక్ష



### పరిహారం చెల్లించాలంటూ తీర్పు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** చెక్ బౌన్స్ కేసులో పెనుబల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తికి సత్తుపల్లి ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి బి.ఎస్.ఎన్ సుమబాల ఏడాది జైలు శిక్షతో పాటుగా రూ. 13 లక్షల పరిహారం ఇవ్వాలంటూ మంగళవారం తీర్పునిచ్చింది. పట్టణానికి చెందిన చోట గణేష్ 2011 జనవరి 10వ తేదీన పెనుబల్లి మండలం కారయిగూడెం గ్రామానికి చెందిన రాధాకృష్ణకు రూ.9 లక్షలు అప్పుగా ఇవ్వగా, 2012 ఆగస్ట్ 3 వ తేదీన రాధక్రిష్ణ రూ.9 లక్షలకు ఇచ్చిన చెక్కు బౌన్స్ అవడంతో సీనియర్ న్యాయవాది పిన్నం జానకి రామరావు ద్వారా కేసు ఫైల్ చేయగా మంగళవారం రాధాకృష్ణ కు ఏడాది జైలు శిక్షతో పాటు రూ 13 లక్షల పరిహారం చెల్లించాలంటూ తీర్పు నిచ్చింది, నగదు చెల్లించని పక్షంలో మరో ఏడాది జైలు శిక్ష అమలు చేయబడుతుందనీ కోర్టు తీర్పునిచ్చింది. 2వ పేజీలో...

# తిరుమలయపాలెం మండలం అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షలకుపైగా నిధులు మంజూరు







మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వారం రోజుల తర్వాత నిన్న రాత్రి కురిసిన వర్షం రైతాంగానికి మేలు చేస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టామని అన్నారు. తిరుమలాయపాలెం (మామిళ్ళకుంట) నుండి ఎదుల్లచెరువు వరకు ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, తిరుమలాయపాలెం నుండి పిండిప్రోలు వయా డొంక వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 45 కోట్లతో ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, దీని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, విద్యార్థులకు తరగతులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 30 పడకల ఆసుపత్రి 26 కోట్లతో 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. తిరుమలాయపాలెం నుంచి ముల్కలపల్లి బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కోటి 50 లక్షలు, అంతర్గత సిసి రోడ్లకు 92 లక్షలతో పూర్తి చేసి మరో 50 లక్షలు మంజూరు చేశామని అన్నారు. తిరుమలాయపాలెం మండల హెడ్ క్వార్టర్ కు 77 కోట్ల 50 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతగా పాలన సాగిస్తున్నదని అన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుండి సరఫరా చేస్తున్న సన్న బియ్యం సరఫరా, మొదటి విడత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఒక విడత మంజూరు చేశామని, మరో 3 విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. కులాలకు, మతాలకు పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. తరతరాల నుండి మనకు ఉన్న ఆస్తుల పట్ల గత ప్రభుత్వం ధరణి పేరుతో అభద్రత కల్పించిందని, రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించి భూ భద్రత కల్పించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించనున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రేషన్ కార్డులను అర్హులందరికీ పంపిణీ చేస్తున్నామని, ఇప్పటి వరకు 5 లక్షల 17 వేల రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరైనా అర్హులు దరఖాస్తు చేసుకుంటే విచారించి మంజూరు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం మన మీద అప్పుల భారం పెట్టినప్పటికీ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి చేతుల మీదుగా 3 కోట్ల పైచిలుకు వ్యయంతో 2 బీటీ రోడ్ల నిర్మాణ పనులు శంకుస్థాపన చేశామని, ఈ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా 20 వేల పైగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు ద్వారా పేద కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యంతో పాటు 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం లబ్ది సైతం చేకూరుతుందని, రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారుల సంతోషం చూస్తే చాలాసంతృప్తి లభిస్తుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. తిరుమలాయపాలెం రైతు వేదిక ఎదురుగా నిర్మాణంలో ఉన్న తోట శ్రీనివాస్ ఇందిరమ్మ ఇంటిని, మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. లబ్దిదారుని ముఖంలో సంతోషాన్ని చూసి అభినందించారు. వేగంగా నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నారు. అనంతరం మంత్రివర్యులు ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఎం.వి.పాలెంలో 72 లక్షలతో గూడూరుపేట జెడ్పీ రోడ్డు వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు, తనగంపాడు వద్ద 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత బి.టి. రోడ్ల నిర్మాణానికి, కస్నాతండ వద్ద కస్నాతండ నుండి ములకలపల్లి వయా కోతులవాగు వరకు 2 కోట్ల 64 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బుర్ర రాజశేఖర్ రెడ్డి, మాజి ఎంపిపి అశోక్, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డుమ్మా టీచర్లకు చెక్...

మొదటి పేజీ తరువాయి

సంబంధిత ఉద్యోగి సెల్ ఫోన్‌లోనే టీజీఎఫ్ఆర్ఎస్ అనే యాప్‌ను డౌన్లోడ్ చేసి వారి హాజరు నేరుగా ఆన్లైన్లో పంపించేందుకు ఏర్పాటు చేస్తుంది. గత ఏడాది నుంచి పేస్ రికగ్నిషన్ యాప్‌ను ఉపయోగించి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని నమోదు చేస్తున్నారు..

### ఫేస్ రిసగ్నేషన్ యాప్ ఇలా

మండలంలో మొత్తం ప్రాథమిక 21 ప్రాథమిక ఉన్నత 6 ఉన్నత 4 పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలో మొత్తం 124 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఉద్యోగుల సమయపాలనకు కొత్తగా ప్రవేశపెట్టిన టీజీఎఫ్ఆర్ఎస్ యాప్ ను సంబంధిత ఉద్యోగి స్మార్ట్ ఫోన్లో డౌన్లోడ్ చేస్తారు. మొదటగా ఉద్యోగి వివరాలతో రిజిస్టర్ చేసుకొని లాగిన్ కావాలి. యాప్ ఇన్స్టాలేషన్ సమయంలో సంబంధిత కార్యాలయం, పాఠశాల ఆవరణ లాంగిట్యూడ్, లాటిట్యూడ్లను టెక్నీషియన్ అప్లోడ్ చేస్తారు. ఒకసారి లాగిన్ అయిన తర్వాత యాప్ నిరంతరంగా వినియోగించవచ్చు. ఇక ఉద్యోగి ఉదయం నిర్దేశిత సమయానికి కార్యాలయంలోకి వచ్చిన తర్వాత యాప్ను ఓపెన్ చేసి క్లాక్ ఇన్ అనే ఆప్షన్ పై నొక్కితే సదురు ఉద్యోగి వచ్చిన సమయం ఆన్లైన్ లో సంబంధిత పర్యవేక్షణ అధికారికి చేరుతుంది. ఆఫీసులో పని సమయం ముగిసిన తర్వాత క్లాక్ అవుట్ అనే ఆప్షన్ పై టచ్ చేస్తే ఉద్యోగి కార్యాలయాన్ని విడిచి వెళ్లే సమయాన్ని పనిచేసిన గంటలను లెక్కించే తిరిగి సంబంధిత పర్యవేక్షణ అధికారి ఆన్లైన్లో చేరుతుంది

### ఉత్తమ బోధనమే లక్ష్యంగా..

ప్రభుత్వం పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదన్న ఫిర్యాదులు ఉన్నాయి చాలామంది పనిచేస్తున్న చోట నివాసం ఉండకుండా దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తూ స్కూలుకు వేళకు చేరుకోవడం లేదు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పరస్పరం సహకరించుకుంటూ విధులకు హాజరు కాకున్నా మరుసటిరోజు రిజిస్టర్లో సంతకాలు చేస్తున్నారని ఆరోపణ లు ఉన్నాయి పాఠశాలలకు ఉపాధ్యాయులు డుమ్మా కొడుతున్నారని ఆరోపణలు రావడంతో ఫేస్ రికగ్నిషన్ హాజరు నమోదు అమల్లోకి తెచ్చింది.

### ముఖ హాజరు ఉడాల్సిందే - చండ్రుగొండ ఎంఈఓ సత్యనారాయణ

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అమలవుతున్న ముఖ హాజరు విధానం ఉపాధ్యాయులకు కూడా అమలు చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయి ఫేస్ రికగ్నిషన్ విధానంతో జవాబు దారితనం పెరుగు తుంది ఉద్యోగులు సమయపాలన పాటిస్తారు ఉపాధ్యాయులు పాఠశాలకు ముందస్తుగానే చేరుకుంటే విద్యార్థుల హాజరు అదే స్థాయిలో పెరుగుతుంది సాంకేతిక లోటుపాట్లను సవరించి పకడ్బందీగా అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్యాలయాల్లో వర్తింపజేయాలి బోధన బోధ నేతర సిబ్బందికి పేస్ రికగ్నిషన్ యాప్‌తో అటెండెన్స్ విధానం ఉండాలని తీసుకున్న ప్రభుత్వ నిర్ణయంతో ఉపాధ్యాయులు డుమ్మాలకు ఆలస్యానికి చెక్ పడుతుంది.

# వేర్వేరు చెక్ బౌన్స్ కేసుల్లో ఇద్దరికీ జైలు శిక్ష

మొదటి పేజీ తరువాయి

డిఫెన్స్ న్యాయవాది గా ఏ పి పి హివవలి వ్యవహరించారు.

### 4 నెలల జైలు...4లక్షల పరిహారం

మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన హసావత్ చిట్టెమ్మ కు ఏపీ రాష్ట్ర వత్సవాయి గ్రామానికి చెందిన దండమూడి బసవ పూర్ణ చందర్ రావు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు అప్పుగా తీసుకున్న మొత్తం ఇవ్వక పోవడంతో సీనియర్ న్యాయవాది మాయర రమేష్ ను ఆశయించి కేసు నమోదు చేసింది. ఈ చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి బిఎస్ఎన్ సుమబాల 4నెలలు జైలు శిక్షతో పాటుగా రూ.4 లక్షలు పరిహారం చెల్లించాలంటూ తీర్పు నిచ్చింది. పరిహారం చెల్లించని పక్షంలో మరో 8 నెలలు జైలు శిక్ష అమలు చేయల్సిందిగా తీర్పులో పేర్కొన్నారు.

# అవి పనికిమాలిన గ్రూపులట!

మొదటి పేజీ తరువాయి

పదవ తరగతి వరకు ఆంగ్లమాధ్యంలో చదివిన ఒక విద్యార్థి చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరంలో చేరాడు. అయితే మొదటినుండి ఆంగ్ల మాధ్యమంలో చదివిన విద్యార్థి సీఈసీ గ్రూపులో తెలుగులో పాఠాలు చెబుతుండడంతో......వృత్తి విద్యా కోర్సులలో అయితే ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తారనే ఉద్దేశంతో తాను సీఈసీ నుండి గ్రూపుకు మారతానని కళాశాల ప్రిన్సిపాల్‌ను అడగగా ఆయన ఒకేషనల్ గ్రూపులు పనికిమాలిన గ్రూపులు అని ఆ గ్రూపులో చదువుకుంటే భవిష్యత్తు ఉండదని సీఈసీ లోనే ఉండమని అన్నారు. ఆయన అన్న మాటలు పెద్ద దుమారమే రేపాయి. విద్యార్థులకు ఆసక్తి ఉన్న గ్రూపులలో ప్రవేశం కల్పించకుండా పైపెచ్చు ఆ గ్రూపులను పనికిమాలిన గ్రూపులు అనడంలో అర్థం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. జనరల్ గ్రూపులలో ఉన్నదేమిటి, బతుకుతెరువు కల్పించే వృత్తి విద్యా కోర్సులలో లేనిది ఏమిటి అని వారు అడుగుతున్నారు. గత వార్షిక పరీక్షలలో జనరల్ గ్రూపులలో అరకొర ఉత్తీర్ణత శాతం సాధించగా ఒకేషనల్ గ్రూపులలో మాత్రం 100% ఉత్తీర్ణత వచ్చింది. దీంతో కళాశాల ప్రతిష్టకు భంగం వాటిల్లకూడదని జనరల్ తో పాటు ఒకేషనల్ గ్రూపులను కలిపి ఉత్తమ ఉత్తీర్ణతా శాతం సాధించామని పత్రికా ప్రకటనలు ఇచ్చారు. ఈ ప్రకటనలలో మర్మమేమిటో ఫలితాలు వచ్చిన తర్వాత సూర్య దినపత్రిక వరుస కథనాలు ప్రచురించిన విషయం విధితమే. కళాశాల ప్రతిష్టను నిలబెట్టిన ఒకేషనల్ గ్రూపులను ప్రిన్సిపల్ చిన్నచూపు చూడడమేమిటని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

### వర్గపోరు తేటతెల్లమైందా?

చర్ల ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులు రెండు వర్గాలుగా చీలి బోధనను నిర్లక్ష్యం చేస్తున్నారని గతంలో దినపత్రికలలో వార్తలు వచ్చాయి. దీంతో అబ్బే అలాంటిదేమీ లేదని అధ్యాపకులంతా కలిసికట్టుగానే ఉన్నామని సమావేశం నిర్వహించి మరీ ప్రకటించారు. ఒకేషనల్ గ్రూపుల అధ్యాపకుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న ప్రిన్సిపల్ వ్యాఖ్యలను విశ్లేషిస్తే ఆయన ఆ గ్రూపులతో పాటు ఒకేషనల్ అధ్యాపకులను కూడా చిన్న చూపు చూస్తున్నారని అర్థమవుతుందని, వారి మధ్య వర్గ పోరును ప్రిన్సిపల్ ప్రోత్సహిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జనరల్ గ్రూపుల అధ్యాపకులకు ప్రాధాన్యత ఇస్తూ ఒకేషనల్ అధ్యాపకులను చిన్నచూపు చూడడం వల్లనే కళాశాలలో వర్గాలు తయారవుతున్నాయని, ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరమవుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ కళాశాలల విద్యాధికారి చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలపై దృష్టి సారించి పరిస్థితులు చక్క దిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు కోరుతున్నారు.

### ప్రిన్సిపల్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి......

### కొట్టే నవీన్.... బిఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు



వృత్తి విద్యను నేర్పించే ఒకేషనల్ గ్రూపులను పనికిమాలినవిగా, ఆ గ్రూపులలో చదివే విద్యార్థులను పనికిమాలిన వాళ్లు అని కళాశాల ప్రిన్సిపాల్ అనడం సరికాదని బిఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కొట్టే నవీన్ పేర్కొన్నారు. ఆ వాఖ్యల వల్ల ఒకేషనల్ విద్యార్థులు, ఉపాధ్యాయుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఉన్నతమైన ఉద్యోగంలో ఉన్న ప్రిన్సిపాల్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదు. విద్యార్థులు తమకు నచ్చిన గ్రూపులలో చదివేందుకు అవకాశం కల్పించాలి. తక్షణమే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి. ఇలాంటి మాటలను మాట్లాడినందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు.

# మహిళా సమాఖ్య పట్టణ నూతన కమిటి ఎన్నిక





**వర్కింగ్ ప్రెసిడెంటుగా పుట్టి భాగ్యలక్ష్మి, అధ్యక్షురాలిగా పైడిపల్లి లక్ష్మి ఎన్నిక**

**ప్రధాన కార్యదర్శిగా షాహీన్**

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్‌న్యూస్) –** భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) కొత్తగూడెం పట్టణ శాఖ నూతన కౌన్సిల్ ఏర్పాటైంది. ఇటీవల జరిగిన పట్టణ మూడో మహాసభలో మహాసభ ప్రతినిధులు ఎన్నికున్న నూతన కౌన్సిల్ సమావేశం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగింది. కౌన్సిల్ సభ్యులు నూతన ఆఫీస్, కార్యవర్గాన్ని ఎన్నికున్నారు. సమాఖ్య కొత్తగూడెం పట్టణ గౌరవ అధ్యక్షురాలిగా మనుబోతుల శైలజ, వర్కింగ్ ప్రసిడెంటుగా పుట్టి భాగ్యలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలిగా 21వ వార్డుకు చెందిన పైడిపల్లి లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా రామవరంకు చెందిన షేక్ షాహీన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పొలమూరి ధనలక్ష్మి, గుమ్మడిల్లి కళ్యాణి, మూర్ధం కళ్యాణి, పోలోజు రమాదేవి, సహాయ కార్యదర్శులుగా మదం విజయలక్ష్మి, కాటూరి అరుణ, తాళ్లకుల నాగమణి, సాయిని సుజాత, షమీమ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎస్ డి కైసర్, కోశాధికారిగా షాహేరా బేగం తోపాటు మరో 21 మందిని కార్యవర్గ సభ్యులుగా 63 మందితో కూడిన కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా వర్కింగ్ ప్రెసిడెంట్ భాగ్యలక్మ్మ, అధ్యక్షురాలు పైడిపల్లి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి షాహీన్ మాట్లాడుతూ పట్టణ మహాసభలో మహాసభలో పలు తీర్మాణాలకు ప్రతినిధులు ఆమోదం తెలిపారని, ప్రధానంగా అన్నిరంగాల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు, మహిళా చట్టాలకు రక్షణ, మహాలక్ష్మి పథకాల పూర్తి స్థాయి అమలు, బిసి రిజర్వేషన్, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, వేధింపులు, పురుషులతో సమానంగా శ్రామిక మహిళలకు వేతనాల అమలుకోసం మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి లోగో ఆవిష్కరణ

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** శాలివాహన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అర్బన్ తాసిల్దార్ దొడ్డారపు సైదులు చేతుల మీదుగా శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ లోగోను, సొసైటీ




విధివిధానాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా వన వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వెలుగుమట్ల పార్కు లో మొక్కను నాటి వందనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ, కార్యదర్శి విలాసాగారపు ప్రసాద్, గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ, ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, రాచర్ల రాజు, అలాగే శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి కిరణ్, ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి మొగలిచెర్ల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడేల్లి సైదారావు, సమన్వయకర్త సర్వయ్య, గౌరవ సలహాదారులు పోలూరి పరశురాములు, సభ్యులు అనగా పోరల్ల కృష్ణ, కానుగుల వేణు, వరికళ్ళు లక్ష్మీనారాయణ అవునురి అశోక్ , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# టియుసిఐ, పోరాట ఫలితంగానే ఇల్లెందులో కార్మికుల టెండర్లు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ, పోరాటం వల్లనే కాంట్రాక్టు కార్మికుల టెండర్లు వచ్చినాయని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ జెకె సివిక్ మెయింటెనెన్స్ కార్మికుల టెండర్ 14 రోజుల తర్వాత పాత మ్యాన్ పవర్ వరకు వచ్చిందన్నారు. కేఓసి సివిక్ మెయింటెనెన్స్ టెండర్లు రావడం కూడా శుభ పరిణామం అన్నారు. ఇంకా ఏరియా స్టోర్ రైల్వేసైడింగ్, డిబ్లాక్ రోడ్డు క్లీనింగ్, కోల్ శాంపిల్ టెండర్లు రావలసి ఉందన్నారు. జెకె సివిల్ రైల్వే సైడింగ్ డీ బ్లాక్ బెల్ట్ క్లీనింగ్ కార్మికుల జీతాలు కూడా కార్మికుల ఎకౌంటర్ జమ చేశారని వారు తెలియజేశారు. వెంటనే ఈటెండర్లను కూడా పిలిచి కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు.కన్వీనియన్స్ డ్రైవర్లతోపాటు కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ లెక్కలు 2024, 25, లెక్కలు చూపించాలన్నారు. 2024 డ్రైవర్లకు సీఎం పీఎఫ్ కట్ అయిందన్నారు. కానీ డ్రైవర్లకు ఇంతవరకు లెక్కలు చూపించడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు వారి జీతంలో నుండి కట్టయిన, సీఎం పిఎఫ్ అమౌంట్ ని కార్మికులకు చూపించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో, కన్వీనియన్స్ యూనియన్ అధ్యక్షులు భూక్య రాజేష్, ఉపాధ్యక్షులు, అలీ భాయ్ అస్లాం సాయి వుట్ల రాజేష్, గుమ్మడి శివ శ్రీనివాస్ రవీందర్, తరుణ్ జగదీష్ చిలకమ్మా దుర్గ బాబురావు లింగమూర్తి స్వాతి సుమలత తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ చేసిన తహసిల్దార్

**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వరావుపేట మున్సిపాలిటీ పట్టణ పరిధిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. స్థానిక గెస్ట్ హౌస్‌లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ, మున్సిపల్



కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో అప్పారావు చేతుల మీదుగా అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 1533 పంపిణీ చేయగా అశ్వరావుపేట టౌన్‌లో 456 రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

# బోడేపూడి ఆశయ సాధనకు కృషి చేద్దాం

**సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి సభ**

**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) –** మధిర మాజీశాసనసభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్క్సిస్టు పార్టీ నేత అమరజీవి బుడిపూడి వెంకటేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు పిలుపునిచ్చారు.బోడేపూడి వెంకటేశ్వరరావు 28వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముందుగా బోడెపూడి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడేపూడి సిపిఎం పార్టీ శాసనసభాపక్ష నేతగా అన్ని పక్షాల మన్ననలు పొందారని, నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సైతం తనవద్ద సూచనలు సలహాలు తీసుకునే వారని అన్నారు. శాసనసభలో ప్రజల సమస్యలపై గలమెత్తారని అన్నారు. మధిర నియోజ కవర్గం అభివృద్ధి తోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అనేక సమస్యలపై ప్రజా ఉద్య మాలలో



భాగస్వామ్యం అయ్యారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగం సమస్య లపై ఆయనఎనలేని కృషి చేశారన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్న పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ శ్రేణులు పోరాడాలని పిలుపునిచ్చారు. అదే బోడిపూడి వెంకటేశ్వరరావు కు మనం ఇచ్చే ఘణ నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర సీనియర్ నాయకులు ఎంవిఎస్ నారాయణ, ముత్తయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా వెప్ స్కో కరాటే చాపియన్ షిప్‌లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** ఈ నెల 3న సౌత్ ఇండియా వెప్ స్కో కరాటే చాంపియన్ షిప్ –ఖమ్మంలో జరిగిన పోటీల్లో త్రివేణి స్కూల్ కొత్తగూడెం విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. కరాటే పోటీలో సందేశ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో త్రివేణి విద్యార్థులు బ్రౌన్ బెల్ట్ కరాటే విభాగంలో కె.రామ్ చరణ్, బి.సిద్ధార్థ, కె.మనోజ్ఞ, బి.ఈష్విత అద్భుత ప్రదర్శన




జరిపి ప్రథమ బహుమతులు సాధించారు. ఈసందర్భంగ పాఠశాలలో బహుమతలు సాధించిన విద్యార్థులను త్రివేణి స్కూల్ డైరెక్టర్ గోల్లపూడి వీరేంద్రచౌదరి, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్ అభినందనలు తెలియజేసారు.

# బీసీల 42శాతం రిజర్వేషన్ ధర్నాలో పాల్గొన్న ఏఐసీసీ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్

**రైలు ప్రయాణంలో మీనాక్షి నటరాజన్ తో సుధీర్ఘ మంతనాలు జరిపిన ఖాజా గౌస్**



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపద్యంలో మంగళవారం డిల్లీ ధర్నాకు రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో కలిసి ఖాజా గౌస్ మొయినుద్దీన్ సోమవారం రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మీనక్షితో డిల్లీ ధర్నాకు ఏర్పాటు చేసిన రైలులో దాదాపు ఆరు గంటలపాటు ఖాజా గౌస్ మొయినుద్దీన్ సుధీర్ఘ మంతనాలు జరిపారు. ఇల్లందు నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో పార్టీ పరిస్థితిలు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల గురించి పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షితో క్లుప్తంగా చర్చించినట్టు ఏఐసీసీ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ తెలిపారు.

# పారిశుధ్యాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**అశ్వరావుపేటటౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వరావుపేట మున్సిపాలిటీ కమిషనర్ దొంతికుంట చెరువు వద్ద హెచ్చరిక బోర్డులను పెట్టారు. చెరువులో ఎటువంటి వ్యర్థాలు వడవేయంకరాడదని, మలవిసర్జన చెరువు పరిసర ప్రాంతాలలో చెయ్యరాదని తెలియచేశారు. ఒకవేళ ఎవరైనా అదిక్రమిస్తే రూ 5000లు జరిమానా విధిస్తామని తెలియచేశారు.అదేవిధంగా పట్టణ







పరిధిలోని న్యాడిల్స్ షాప్ నిర్వాహకులకు చెత్తను బహిరంగంగా పడవేస్తే చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.పట్టణ పారిశుద్ధ్య విషయంలో ఎక్కడకూడా ఉపేక్షించేది లేదని తెలిపారు.

## రేషన్ కార్డులు పంపిణీ చేసిన తహసిల్దార్ భగవాన్ రెడ్డి..





**దమ్మపేట సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లేని నిరుపేదలకు రేషన్ కార్డులను మంజూరు చేసి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలుపరిచే దిశలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం తహసిల్దార్ భగవాన్ రెడ్డి లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు,చిన్నశెట్టి చిట్టిబాబు, గట్ల సర్వేశ్వరరావు, చిన్న శెట్టి గోపి, కందుల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి వంట సామాగ్రి, కింటా బియ్యం అందజేత




**అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండలంలో జగ్గార సమీపంలో ఉన్నటువంటి హరిఫా రోషిని వృద్ధాశ్రమానికి మణుగూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు పిల్లారి శెట్టి హరిబాబు మనవరాలు జీవిత పుట్టినరోజు సందర్భంగా వంట సామాగ్రి, కింటా బియ్యాన్ని ఆశ్రమ నిర్వాహకులు మీరా హుస్సేన్, ఆరిఫా రోషినికి అందజేశారు. అనంతరం వృద్ధులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా లయన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ మీరా హుస్సేన్ మాట్లాడుతూ పిల్లారి శెట్టి హరిబాబు మనవరాలు జీవిత శ్రీ పుట్టినరోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఆనందంగా ఉందన్నారు మానవత్వంతో ఆసరాలేని వృద్ధుల మధ్య జరుపుకోవడం పలువురికి ఆదర్శన్యం అన్నారు జీవితంలో ఎప్పటికీ మరి ఎప్పటికీ మిగిలే ఆత్మసంతృప్తి కేవలం ఆపన్నులను ఆదుకోవడంలోనే ఉంటుందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాసెస్ అయిన హంగర్ రిలీఫ్ కింద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం వృద్ధులతో ఆత్మీయ పలకరింపులో భాగంగా మాటామంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షైనాస్ బేగం మహారాజ్ దంపతులు పిల్లారి శెట్టి హరిబాబు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ బేతంచెట్టి నాగేశ్వరావు, చింతపల్లి రాంబాబు, డాక్టర్ సమ్మయ్య, ఆశ్రమ నిర్వాహకులు, పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్).–** విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని వెన్నెల బైలు గ్రామానికి చెందిన పర్షిక రాజు (30) ఉదయం ద్విచక్ర వాహనంపై తన మొక్కజొన్న చేను వద్దకు వెళుతున్న క్రమంలో 33 కెవి విద్యుత్ తీగ పడి ఉండటాన్ని గమనించక పోవడంతో విద్యుత్ వైర్ ద్విచక్ర వాహనానికి తగిలి విద్యుదాఘాతానికి గురై ద్విచక్ర వాహనంతో సహా మంటలంటుకొని మృతి చెందాడు. సంఘటనా స్థలానికి కొమరారం ఎస్సై పఠాన్ నాగుల్ మీరా ఖాన్ సందర్శించి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అతని మృతితో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు పోయాయని సంబంధిత బాధితుడికి న్యాయం చేయాలని, మృతుని కుటుంబానికి ప్రభుత్వం రూ 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు, సిపిఐ ఎంఎల్( మాస్ లైన్) నాయకులు కొమరం శాంతయ్య, తుడుం దెబ్బ గుండాల మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొలికిపోగు తిరుపతమ్మ కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలు కొలికి పోగు తిరుపతమ్మ చిత్రపటానికి నివాళులర్పించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొడ్డా భాస్కరరావు,దొడ్డా నరేష్, మోరంపూడి వెంకటేశ్వరరావు,బొంతు రాజశేఖర్,బాల శ్రీధర్,పాల్గొన్నారు.

# రైతులకు వరప్రదాయని 'కాళేశ్వరం'





### పినాకీ ఘోష్ రిపోర్ట్ ముమ్మాటికీ కాంగ్రెస్ కమిషన్ రిపోర్టే

### డైవర్షన్ పాలిటిక్స్ తో టైంపాస్ చేస్తున్న ప్రభుత్వం

### గోబెల్స్ ప్రచారం చేయడంలో తలమునకలైన మంత్రులు

### రెండేళ్ళలో రెండులక్షల కోట్ల అప్పులు చేసిన కాంగ్రెస్

### కుంగిన పిల్లర్లకు మరమ్మతులు చేయకుండా కాలయాపన...

### మళ్ళీ వచ్చేది, ప్రజలు కోరుకునేది బీ ఆర్ ఎస్సే

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

**కొత్తగూడెం ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర రైతులకు వరప్రదాయని కాళేశ్వరం' ప్రాజెక్టు అని, కరువు కాటకాలతో అల్లాడిన రాష్ట్ర ప్రజానీకానికి ముందుచూపుతో, మాజీ సీఎం కేసీఆర్ దార్శనికతతో నిర్మించుకున్న ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల, ప్రజల ఉసురుపోసుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్యక్షప్రసారం చేయగా.. ఈ కార్యాక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు హాజరై సావధానంగా విన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ కాళేశ్వరంపై వేసిన పినాకీ ఘోష్ కమిషన్ పూర్తిగా కాంగ్రెస్ కమిషన్‌గా పనిచేసిందని, అది పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కమిషన్ రిపోర్టు మాత్రమేనని ఎద్దేవా చేశారు. కరువు, కాటకాలతో అల్లాడిన తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షంగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బతుకుదెరువు కోసం వలస పోయిన తెలంగాణ ప్రజలు రాష్ట్రం ఏర్పడ్డాక తిరిగి వచ్చి వ్యవసాయం చేసుకొని గౌరవంగా బ్రతుకుతున్నారని, అదే విధంగా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది వచ్చి ఇక్కడ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రాన్ని నవ్వులపాలు చేయాలనుకొని కుట్రలకు తెరలేపిందని కానీ వాళ్ళు చేస్తున్న పనుల వల్లే ప్రజల ముందు నవ్వులపాలవుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడటం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని, అందుకే అధికారంలోకి వచ్చిన సుమారు రెండేళ్ళలో రెండులక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని, ఇచ్చిన ఏ హామీని కూడా సక్రమంగా అమలు చేయక కప్పదాటు వైఖరిని అవలంభిస్తోందని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టుతో రాష్ట్రాన్ని ఎడారిగా మార్చాలనుకుంటుందని, డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని అబద్దాలు చెబుతూ పబ్బం గడుపుకుటుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంతో విసుగుచెందారని, రెండేళ్ళు కూడా కాకుండానే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, అసహనం పెరిగిపోయాయని, మళ్ళీ అందరి చూపు కేసీఆర్ పైనే పడిందని, అందుకే ఎక్కడ సమావేశం పెట్టినా కేసీఆర్ ను తలుచుకుంటున్నారని, ఈ బాధలుపడలేకపోతున్నామని బహిరంగంగానే చెబుతున్నారని వివరించారు.మూడేళ్ళ తర్వాత వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని, అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టులో కుంగిన రెండుపిల్లర్లకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, భద్రాచలం పార్టీ ఇన్చార్జ్ మానె రామకృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంతపురి రాజుగౌడ్, కొట్టి వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, సిలివేరు సత్యనారాయణ, జయరాం, కాంపెల్లి కనకేష్, సింధు తపస్విని, పోతురాజు రవి, వి. పూజిత, భూపతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన జల్లరపు సుహాస్‌కు క్రికెట్ కిట్ పంపిణీ





**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జల్లారపు సాయి సుహాస్ అండర్–19 క్రికెట్‌లో జిల్లా స్థాయిలో ఎంపికై తన ప్రతిభను చాటాడు. ఇతనికి క్రికెట్ కిట్ అవసరమని సామాజిక సేవకులు ధర్మసోత్ ఉపేందర్, కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి సుహాస్‌ను అభినందించి, స్పోర్ట్స్ షాప్‌కు తీసుకువెళ్లి కావలసిన క్రికెట్ కిట్ ఇప్పించి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుతో కలిసి క్రికెట్ కిట్‌ను అందజేశారు.అనంతరం గ్రంథాలయ చైర్మన్ వీరబాబు ను సాలువతో సత్కరించి మొక్కను అందజేశారుఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, ఉపేందర్, మోహన్, మురళి తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** బిఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చి పార్టీలో ముమ్మరంగా చేరికలు జరుగుతున్నాయి. రానున్న స్థానిక ఎన్నికలలో విజయ దుందుభి మోగించేందుకు బిఆర్ఎస్ శ్రేణులు ముందు నుంచే తమ ప్రయత్నాలను మొదలు పెడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనులు, తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు గుర్తు చేస్తున్నారు. ఫలితంగా బిఆర్ఎస్‌లో చేరికలు ఊపందుకున్నాయి. చర్ల మండల పరిధిలోని మామిడిగూడెం, బెస్త కొత్తూరు గ్రామాలలో సిపిఐ పార్టీకి చెందిన 30 కుటుంబాలు మంగళవారం గులాబీ కండువా కప్పుకుని బిఆర్ఎస్ లో చేరారు. మామిడిగూడెం సిపిఐ శాఖ కార్యదర్శి ఇర్పారామారావు, బెస్త కొత్తూరు సిపిఐ శాఖ కార్యదర్శి మునిగల రామారావు నేతృత్వంలో 30 కుటుంబాలు సిపిఐ ని విడిచి గులాబీ గూటికి చేరారు వీరిని టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లాయని ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీల పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందన్నారు. పార్టీలో చేరిన వారికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు తెల్లం లక్ష్మీనారాయణ, భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మాజీ ఎంపీటీసీ గుంజ నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ కారం కన్నారావు, మాజీ కోఆప్షన్ నెంబర్ కో ఆప్షన్ మెంబర్ ఎస్కే సాదిక్, ఇర్ప అబ్బాస్, కారం నరసింహారావు,కారం జోగారావు, జీడిగుంట సతీష్, దొడ్డి మల్లయ్య, సైదా, భద్రకేళి పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించిన మట్టా

**-ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో సమీక్ష**
**-మనోధైర్యాన్ని పెంచేందుకు కాంగ్రెస్ నేతలతో కలిసి విద్యార్థునిలతో కలిసి భోజనం చేసిన మట్టా**
**-ఉన్నత అధికారులతో కలిసి ఆశ్రమ పాఠశాల పరిసరాల పరిశీలన**





**కల్లూరు ఆగస్టు 05 (సూర్య న్యూస్):** మున్సిపాలిటీ కేంద్రంలోని ఎన్ ఎస్ పి లో గిరిజన ఆశ్రమ పాఠశాల నందు సోమవారం సుమారు 40 మంది ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైన విద్యార్థినిలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు విద్యార్థులను పరామర్శించి స్వయంగా వైద్యం చేశారు. విద్యార్థినిలు అస్వస్థతకు కారణాలను ప్రభు త్వ వైద్యులతో చర్చించి మెరుగైన వైద్యం అందించేందుకు తగు సలహాలు సూచనలు అందించారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాలకు వెళ్లి హాస్టల్ వాతావరణాన్ని పరిశీలించారు. విద్యార్థునిలకి మనోధైర్యాన్ని కల్పిస్తూ వారితో కలిసి భోజనం చేశారు.ఆర్వో వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుతున్నారా? లేదా? అని ఆరా తీశారు.ప్రభుత్వ అధికారులతో ఆశ్రమ పాఠశాలలో కిచెన్, వంట గదులు, హాస్టల్ విద్యార్థినులు చదువుకునే క్లాస్ రూములు పరిశీలి ంచారు. హాస్టల్ వార్డెన్ తో పాటు సిబ్బంది, వంట మనుషులతో మాట్లాడుతూ పలు సమస్యలను అడిగి తెలుసుకొని విద్యార్థినిల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఐటీడీఏ పిఓ పరిధిలో ఉన్నందున సంబంధిత పి ఓ తో మాట్లాడి గిరిజన ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గిరిజన ఎస్టి ఆశ్రమ పాఠశాలపై జిల్లా కలెక్టర్ తో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఎస్టీ హాస్టల్ అభివృద్ధి గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఆపదలో విద్యార్థులు ఉంటే వారితో రాజకీయాలు చెయ్యొద్దని సూచిం చారు. ఇప్పటికే పలు ఆశ్రమ, సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చామని ఇకపై నియోజకవర్గంలో ప్రభుత్వ హాస్టల్స్ ను ఆకస్మిక తనిఖీలు చేస్తామని, ఎక్కడైనా తప్పు జరిగితే వేటు తప్పదని అధికారులను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటిగ్రేటెడ్ వంటి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో స్కూల్స్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందించి అమలు చేస్తుంటే ఇలాంటి సంఘ టనలు జరగటం దురదృష్టకరమని ఇలాంటి సంఘ టనలు పురావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.










# దండి సురేష్ నిబద్ధతకు గౌరవం దక్కింది

**- శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు**
**- ప్రగతి కో-ఆపరేటివ్ ఆటోనగర్లో ఘన సన్మానం**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఎత్తిన ఎర్రజెండాను దించ కుండా.. మూడు దశాబ్దాలుగా దండి సురేష్ చూపిన నిబద్ధతకు జిల్లా కార్యదర్శి బాధ్యత లభించడం ఎంతో గర్వకారణం అని శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల ప్రగతి కో-ఆపరేటివ్ ఆటోనగర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటోనగర్ ఏర్పాటులో నాటి మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రస్తుత సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు చేసిన కృషి ఎనలేనిది అన్నారు. అదేవిధంగా ఇక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దండి దండి సురేష్ సహకారం మద్దతు సాధ్యమైనట్లు తెలిపారు. కార్మిక , కర్షకుల పట్ల భారత కమ్యూనిస్టు (సిపిఐ) పార్టీకి ఉన్న అంకితభావంతో ఆటోనగర్ నిలబడిందన్నారు. ఆటోనగర్లో సమస్యలను పరిష్కరించడంలో తోడ్పాటున అందించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గంగవరపు రామకృష్ణ, డైరెక్టర్లు కూచిపూడి కృష్ణారావు, కోలా రాము , వేణుగోపాల్ ,పల్లపు గోవింద్ ,బుర్ర ఉప్పలయ్య ,మహమ్మద్ యాసీన్ ,పాలడుగు కృష్ణ, ప్రేమ్చంద్ కోశాధికారి హరిలాల్ పటేల్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మండల సమితి సభ్యుడు దండి రంగారావు, సిపిఐ సోషల్ మీడియా సభ్యులు రెబ్బగొండ్ల గోపి, శివ, మెకానిక్ షెడ్ల ఓనర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# తల్లి పాలతో శిశువుకి వ్యాధి నిరోధక శక్తి

**- ఘనంగా ప్రపంచ తల్లిపాల దినోత్సవం.**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....** పెనుబల్లి మండలం విఎం బంజర్, కొత్త కారాయి గూడెం గ్రామా లలోని అంగన్వాడి కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల దినోత్సవ కార్య క్రమాలను ఘనంగా నిర్వహి ంచారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలి. కాన్పు జరిగిన వెంటనే సాధ్యమైనంత పాలు పట్టించాలి త్వరగా బిడ్డకు పాలు పట్టించాలి. నవజాత శిశువులు ముర్రుపాలు తాగటం వలన బిడ్డకు వ్యాధిని నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని జీవితాంతం అనారోగ్య సమస్యలు రావని తల్లులకు బాలింతలకు గర్భిణీలకు ఆయా అంగన్వాడి కేంద్రాల సూపర్వైజర్ లు తెలియజేసారు. స్థానికంగా లభించే తాజా కూరగాయలను, చిరుధాన్యాలను ఆరోగ్యలక్ష్మి ద్వారా ఇచ్చే ఆహారం, పాలు గుడ్లు తినాలని గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఆహారంగా తీసుకోవాలని వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. తల్లిపాల ప్రాముఖ్యత అవగాహన ర్యాలీ నిర్వహించారు. గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ నిర్మల, అంగన్వాడి సూపర్వైజర్ లు అనురాధ, మల్లేశ్వరి, ఇరిషత్ బేగం, అంగన్వాడి టీచర్ విజయ కుమారి ఆశవర్కర్స్ సత్యవతి, నాగమణి, వెంకటమ్మ ఏఎన్ఎం రాణి, వెంకటనరసమ్మ, త్రివేణి స్కూల్ టీచర్ అనూష సెక్రెటరీ సుజాత, వరలక్ష్మి, శిరోమణి, రాధిక, ఆయా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైడే ను సమర్థవంతంగా నిర్వహించాలి

**- డీఎంహెచ్ఓ డా. బానోతు కళావతి భాయి**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** గ్రామాల్లో ప్రతిరోజు డ్రైడే ను సమర్థవంతంగా నిర్వహించాలని డీఎంహెచ్ఓ డా. కళావతి బాయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల మంగళవారం జరిగే ఆశా డే కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొని ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకే డ్రైడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనాల వ్యాధులు దృష్ట్యా గ్రామాల్లోని ప్రజలకు వ్యక్తిగత శు భ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటింటికి వెళ్లి జ్వర పీడితులను గుర్తించి జ్వర తీవ్రతను బట్టి మెరుగైన వైద్యం కోసం స్థానిక పీహెచ్సీకి తరలించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల సంఖ్యను పెంచాలని, హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు జిల్లా ఆసుపత్రి నందు కాన్పులు జరిపించాలని తెలిపారు. టీబి, లెప్రసీ వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ డా. వేముల స్రవంతి, హెల్త్ సూపర్వైజర్స్ దానయ్య, స్వర్ణమార్త లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇతరుల ప్రమేయం లేకుండా సేవలు...

**-తహసీల్దార్ సూర్య నారాయణ మూర్తి**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇతర వ్యక్తుల ప్రమేయం లేకుండా నేరుగా కార్యాలయ సిబందిని సంప్రదించి పౌరసేవలను వినియోగించుకోవాలని తహసీల్దార్ ఎస్వి సూర్య నారాయణ మూర్తి సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో పెనుబల్లి మండల ప్రజల పనులు సమస్యల పరిష్కారం కొరకు సిబ్బంది అందుబాటులో లేకుంటే సంబంధిత అధికారులు, సిబ్బందిల చరవాణి ద్వారా సంప్రదించాలని చరవాణి లో స్పందించ లేకపోతే అవసరమైన సేవలను మెసేజ్ ల ద్వారా, వాయిస్ మెసేజ్ ల ద్వారా సేవలు పొందాలని తెలిపారు. మండల ప్రజల సేవలు సమస్యలను పరిష్కరించేందుకు తమ పరిధిలోని సేవలను పూర్తి చేసేందుకు నిరంతరం కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉండి సకాలంలో సేవలు పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజల నిర్ణీత కాలం పరిమితి మించితే నేరుగా అధికారులను కలిసి సేవలను పొందవచ్చని తహసిల్దార్ సూర్యనారాయణమూర్తి ఒక ప్రకటన విడుదల చేశారు.

# ఇద్దరు గ్రామ పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

**-ఎంపీఓ కు షోకాజ్ నోటీస్ జారీ**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** విధులకు హాజరయ్యే విషయంలో తప్పుడు అటెండెన్స్ కు పాల్పడిన ఇద్దరు గ్రామపంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సస్పెండ్ చేశారు. మండల పరిధిలోని తూటికుంట్ల, ఆళ్లపాడు గ్రామపంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వర్తిస్తున్న బక్క సురేష్, మల్లారపు శ్రీనివాసరావు లు తమ విధుల నిర్వహణలో సమయపాలన పాటించకుండా డైలీ శానిటేషన్ రిపోర్ట్ (డీఎస్ఆర్) యాప్ ద్వారా తప్పుడు అటెండెన్స్ కు పాల్పడడంతో మంగళవారం జిల్లా కలెక్టర్ ఇరువురిని సస్పెండ్ చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. విధుల నిర్వహణలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు డిఎస్ఆర్ యాప్ ద్వారా తమ ముఖచిత్రాన్ని అప్లోడ్ చేస్తూ విధులకు హాజరవ్వాలి. అయితే సమయపాలన పాటించని ఈ పంచాయతీ కార్యదర్శులు సహా సిబ్బందికి పాస్ ఫోటోలు ఇచ్చి ఉదయం 9 గంటలకే విధులకు హాజరైనట్లు ప్రత్యేక యాప్ ద్వారా తప్పుడు హాజరు నమోదు చేసుకుంటూ ఉన్నతాధికారులకు దొరికిపోయారు. దీనిపై విచారణ జరిపిన జిల్లా అధికారులు వీరిని సస్పెండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శుల పనితీరును పర్యవేక్షించని ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి కి కలెక్టర్ షోకాజ్ నోటీసు జారీ చేశారు.

# ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండాలి ఐటీడీఏ పీవో రాహుల్

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్, గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సరఫరా చేస్తున్న అల్పాహారం, భోజనాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని, కల్లూరు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో జరిగిన పరిణామాలు ఒక హెచ్చరికగా భావించి ఇకముందు ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్లపై ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఇన్స్టిట్యూషన్లలో పనిచేయుచున్న ప్రిన్సిపాల్, హెచ్ఎం వార్డెన్ లతో, ఐటిడిఎ పీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒకటిన్నర సంవత్సరాలుగా మన ఇన్స్టిట్యూషన్లో చదివే విద్యార్థినీ విద్యార్థుల చదువుపరంగా గాని, ఆహార విషయంలో గాని, ఆరోగ్య విషయంలో గానీ ఎటువంటి పొరపాట్లు జరగలేదని, కానీ ఈ మధ్యకాలంలో సిబ్బంది నిర్లక్ష్యం, వార్డెన్, హెచ్ఎం, ప్రిన్సిపాల్ ల అశ్రద్ధ వలన తప్పులు జరుగుతున్నాయని, ఇక ముందు ఇలా జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మీపై ఉందని అన్నారు. కమిషనర్ జాయిన్ అయి వారం రోజులు కూడా కాలేదని ఈ లోపల మన జిల్లాలో ఉన్న ఇన్స్టిట్యూషన్లో ఇటువంటి తప్పులు దొర్లడం క్షమించరాని విషయమని, ఎవరిని ఉపేక్షించమని ఇకముందు ఇటువంటి పరిమాణాలు ఏ ఇన్స్టిట్యూషన్లో జరిగిన ఆ సిబ్బందిపై క్రిమినల్ కేసులు పెట్టి శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థులకు అందించే ఫుడ్ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని అన్నారు. ప్రతి ఇన్స్టిట్యూషన్లో ఫుడ్ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, వండిన ఆహారాన్ని ముందుగా ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే సర్టిఫై చేసి పిల్లలకు పెట్టాలని, పిల్లలు భోజనాలు చేసిన తర్వాత అస్వస్థకు గురి అయితే సర్టిఫై చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వంటగది, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకసారి హెచ్ఎం, వార్డెన్, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు ఐకమత్యంగా ఉండి శ్రమదానం చేసుకోని పరిసరాలలో మొక్కలు నాటించాలని, జి సి సి నుండి సరఫరా అయ్యే బియ్యం పప్పులు అన్ని సక్రమంగా చూసుకోవాలని ఏమైనా నాసిరకంగా ఉంటే వాపస్ చేసి వెంటనే ఏటీడీవోకు తెలియజేయాలని, పిల్లల చదువుకు భంగం కలగకుండా చూడాలని, ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్ సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని, ఆర్ సి ఓ లు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఏటీడీవోలు, ఐటీడీఏ నుంచి నియమించబడ్డ స్పెషల్ ఆఫీసర్లు, ఎస్ సి ఆర్ పి లు వారానికి తప్పనిసరిగా మూడు ఇన్స్టిట్యూ షన్లు సందర్శించి ఇన్స్టిట్యూషన్ యొక్క బాగోగులు పిల్లలను అడిగి తెలుసుకోవాలని, ఇకముందు ఫుడ్ పాయిజన్, పిల్లలతో మాట్లాడిన వీడియోలకు సంబంధించిన చిత్రాలు నా దృష్టికి వస్తే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఇన్స్టిట్యూషన్లో 100% కొత్త మెనూ అమలు చేసి పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పాఠశాలలకు, వసతి గృహాలకు ఏమైనా మరమ్మతులు ఉంటే చేయిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ విజయలక్ష్మి, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఏటీడీవోలు సత్యవతి, భారతీదేవి, ఖమ్మం జిల్లాలోని ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్ పాల్గొన్నారు.





# యంగ్ ఇండియా స్కూళ్లతో కొత్త విద్యా యుగానికి నాంది

## -మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు ఈ సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... "పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు అందజేయనున్నాం" అని హామీ ఇచ్చారు.గతంలో విద్యలో వెనుకబడిన ఈ ప్రాంతానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ. 470 కోట్లను విద్యాభివృద్ధికి కేటాయించామని తెలిపారు. జేఎన్టీయూ ఏర్పాటు కోసం 208 కోట్లు, పాలేరు నియోజకవర్గంలో ఐటీఐ కాలేజీ మంజూరు చేయించామని చెప్పారు.గత ప్రభుత్వం నిర్మించిన రెసిడెన్షియల్ స్కూళ్లు కోళ్లఫారాలు, రైస్ మిల్లుల్లో మారిపోయాయని విమర్శి ంచారు. కానీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అందరూ ఒకే వేదికపై చదువుకునేలా యంగ్ ఇండియా స్కూళ్లు నిర్మిస్తున్నాం. స్కిల్ డెవల ప్మెంట్ యూనివర్సిటీ కూడా ప్రారంభించాం" అని పేర్కొన్నారు."బీ ఆర్ ఎస్ నిర్వాకం వల్లే విద్యార్థులు ఈ దుస్థితికి చేరుకున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు" అంటూ గత ప్రభుత్వ పెద్దలపై విమర్శలు గుప్పించారు. "ఎన్ని ఇబ్బందులు వచ్చినా పిల్లలను మ ణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం. తల్లిదండ్రులు కష్టపడి పాఠశాలకు పంపిస్తున్నారు. ఆ కోరిక నెరవేర్చే బాధ్యత మీది. విద్యార్థుల కోసం ఏదైనా కావాలన్నా నేను సాయం చేస్తా" అని భరోసా ఇచ్చారు.





# పులిగుండాలలో పర్యాటకుల బసకు నిర్మాణాలు

## -స్థల సేకరణకు గ్రామసభ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**





ఎకో టూరిజం గా అభివృద్ధి చేస్తున్న పెనుబల్లి మండలం లోని పులిగుండాల ప్రాజెక్టు అటవీ ప్రాంతంలో పర్యాటకులు బస చేసేందుకు ఆకర్షణీయమైన భవనాలు, గుడిసెలు నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టారు. బ్రహ్మలకుంట గ్రామపంచాయతీ పరిధిలో నిర్మా ణాలకు స్థల సేకరణ నిమిత్తం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించి పులిగుండాల ప్రాజెక్టు అభివృద్ధికి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, రాములు, ఏఈ యశ్వంత్ కుమార్, ఎన్ మాధవి, భరత్ కుమార్ పంచాయతీ ప్రత్యేక అధికారి జ్యోతిరాదేవి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని బెటాలియన్ కానిస్టేబుల్ మృతి

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఉరి వేసుకుని బెటాలియన్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మండలం గంగారం 15.వ బెటాలియన్ లో గత 18 .ఏళ్ల కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ములుగు జిల్లా కు చెందిన పి సి 1215 అల్లం బాలరాజు (40) బేతుపల్లి గ్రామంలో ఇల్లు అద్దెకి తీసుకొని ఒక్కడే నివాసం ఉంటున్నారు. గత ఏడాది క్రితం భార్య ,భర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో భార్య పిల్లలతో కలిసి పుట్టింట్లో ఉంటుంది. కొంతకాలంగా మద్యానికి బానిస అయిన అల్లం బాలరాజు మద్యం మత్తులో గత రెండు రోజుల క్రితం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా ఇంటి నుంచి దుర్వాసన రావడంతో ఇంటి యజమాని చుట్టుపక్కల వారు గమనించి బెటాలియన్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులకు వివరాలు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ సంఘటనపై సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇద్దరు విద్యుత్తు అధికారుల సస్పెన్షన్

**సూర్య ప్రతినిధి ఖమ్మం,**

ఖమ్మం సర్కిల్ లోని తిరుమలాయపాలెంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్. భాస్కరరావు, ఏ. ఎల్.ఎం.యు. జగత్ జీవన్ లు అవినీతికి పాల్పడడంతో టీజీఎస్పీడీసీఎల్ యాజమాన్యం వారిని సస్పెండ్ చేసింది. చింతల్ తండా రైతులు కొత్త వ్యవసాయ సర్వీసుకు దరఖాస్తు చేసుకోగా, మంజూరు చేసే విషయంలో లక్ష రూపాయలు డిమాండ్ చేసి 90,000 తీసుకున్నట్లు విజిలెన్స్ ఎంక్వయిరీ లో వెల్లడైందని పేర్కొన్నారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించే విషయంలో ఎటువంటి అవినీతి ఆరోపణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా టీజీ ఎన్పీడీసీఎల్ యాజమాన్యం తెలిపింది. అర్. భాస్కర్ రావు, యు. జగత్ జీవన్ పై డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ చేపడుతున్నామని స్పష్టం చేసింది. ఎవరైనా అవినీతికి పాల్పడితే తెలియజేయాలని ఈ సందర్భంగా యాజమాన్యం కోరింది. ఫోన్ నెంబర్ 9281033233 లో సంప్రదించాలని తెలిపింది.

# సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు చర్యలు చేపట్టాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి, -వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**

**-తిరుమలాయపాలెంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రకృతి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల, సామాజిక ఆర్యోగ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, మెడికల్ ఫార్మసి, ఎమర్జెన్సీ ఓ.టి, క్యాజువాల్టీ, ఇన్ పేషంట్, పురుషుల వార్డు, ప్రసవ గది, ఇసిజి రూమ్, ల్యాబ్ శాంపిల్ గది, ఫీవర్ రిజిస్టర్ పరిశీలించారు. పేషంట్ల వార్డుల కిటికీలకు పరదాలు పెట్టాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా గర్భిణీ మహిళలు, పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ ప్రదేశం, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించా లన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా ఆశా సిబ్బంది గ్రామాలలో పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా ప్రత్యేక వైద్య అందించేలాగా చూడాలని తెలిపారు. డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన వైద్య పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.







# డబల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లాలో పెండింగ్ ఉన్న 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో మంగళవారం చర్చించి పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లాలో 7229 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా 6107 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని, 655 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని, 467 ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేదని అధికారులు కలెక్టర్ కు నివేదిక అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రారంభం కాని 467 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మినహాయిస్తే ఖమ్మం జిల్లాలో 6762 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటాయని, వీటిలో 5630 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటికే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, మిగిలిన 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 260 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్దిదారులకు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని, 217 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయి మౌళిక వసతుల కల్పన పెండింగ్ ఉన్నాయని, 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయని అన్నారు. రెవెన్యూ శాఖ పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 217 ఇండ్ల వద్ద పెండింగ్ ఉన్న ఇన్ ఫ్రా పనులు యుద్ధ ప్రాతిపదికన ఆగస్టు నెలాఖరు వరకు పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయింపు జరగాలని అన్నారు. జిల్లాలో వివిధ దశల్లో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇండిపెండెంట్ గా ఉన్న 383 ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల నమూనాలో లబ్దిదారులే నిర్మించుకునేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రస్తుత స్థితిగతుల ఆధారంగా లబ్ధిదారుడికి ప్రభుత్వ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జి1, జి2 మోడల్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు ప్రత్యేకంగా ప్రభుత్వం మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్, ఎన్.పి.డి.సి.ఎల్., పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రసవాల సంఖ్య ను పెంచాల్సిందే...

**-విడిపోయిన సమన్వయంతో టార్గెట్ రీచ్ కావాలి**

**-ప్రభుత్వ వైద్యసేవలు గురించి అవగాహన కల్పించాల**

**-జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి. కె.రాజశేఖర్ గౌడ్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ హస్పిటల్ ప్రసవాల సంఖ్య ను పెంచాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధి కారి డాక్టర్.కె.రాజశేఖర్ గౌడ్ సూచించారు. మండల కేంద్రంలోని సీహెచ్సీ లో వైద్యులు,ఏఎన్యాం, ఆశా కార్యకర్తల సమావేశం ను మంగ ళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రసవాల సంఖ్య తీరు బాధకరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న సేవల గురించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు .జిలాలోనే ఆదర్శంగా నిలిచేలా ప్రసవాలను పెంచాల్సిందేనని అన్నారు. అందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం పీహె చ్సీ,సీహెచ్సీ లు రెండు గా విడిపోతున్నప్పటికీ ఇరువురు కోఆర్డినేషన్ చేసుకుని టార్గెట్లు చేరుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శి ంచాలి... గర్భిణీలను నమోదు చేయించాలన్నారు. సాధారణ కానుకల వలన కలిగే ప్రయోజనాల గురించి గర్భిణీలకు వివరించాలని సూచి ంచారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. జ్వర పీడితులను గుర్తించి సిహెచ్సికి తరలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్వో బి. చందు నాయక్, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ బి మంగళ,డాక్టర్ నాగమణి, డాక్టర్ ఎండి సన,డాక్టర్ అర్జున్,గౌతమ్, సిహెచ్ వి శాంతిరాణి, హెచ్ఐవోలు చంద్రశేఖర్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

**-గంజాయి సరఫరా చేసినా.. విక్రయించిన కఠిన చర్యలు.**

**-మధిర పట్టణ ఇన్స్పెక్టర్ దోమల రమేష్**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

గంజాయి సరఫరా చేసినా.. విక్రయించిన కఠిన చర్యలు తప్పవని మధిర పట్టణ సీఐ దోమల రమేష్ హెచ్చరించారు. మంగళవారం టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రెస్ నోట్ విడుదల చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు టౌన్ ఎస్ఐ ఎం కిషోర్ కుమార్, పోలీస్ సిబ్బందితో రక్కి నిర్వహించి ఒరిస్సా రాష్ట్రం సీలేరు పుష్పలంక గ్రామం నుండి గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా చుట్టుపక్కల వినియోగదారులకు అమ్ముటకు సిద్ధంగావున్నాభూక్య అనూష్ నాయక్, కుంచం గోపీచంద్, మరియు ఒక మైనర్ బాలుడిని, సుమారు 2 లక్షల రూపాయల విలువగల 4 కేజీల గంజాయితో సహా పట్టుకొని పంచానామా నిర్వహించి టౌన్ పిఎస్ కు తరలించి వారిపై తగు కేసు నమోదు చేసి విచారణ అనంతరం ఆ ఇద్దరు వ్యక్తులను రిమాండ్కు తరలించిన్నట్లు టౌన్ సిఐ రమేష్ తెలిపారు. గంజాయి కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని పట్టణ సీఐ అభినందించారు.

# బాసరలో త్రిబుల్ ఐటీకి ఎంపికైన షేక్ నాసియా

**- అభినందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..**

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-**



పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణతను సాధించి బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన షేక్ రెహమాన్ షహజాద్ దంపతుల కుమార్తె షేక్ నాసియా ను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఆదివారం విద్యార్థిని నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి కొంత నగదు బహుమతిని అందించారు. ఈ క్రమంలోనే పై చదువుల గురించి నాసియా లక్ష్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఉన్నత చదువుల కోసం తన వంతు సహాయ సహకా రాలను అందిస్తానని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఉన్నతమైన చదువు లతో భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తద్వారా కన్న తల్లి దండ్రులకు పుట్టిన ఊరుకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశలోనే కాసేపు నాసియా కుటుంబ సభ్యులతో ముచ్చటించారు చదువులలో రాణిస్తున్న నాసియా కు తల్లిదండ్రులు ప్రోత్సాహం



అందించాలని ఆయన కోరారు. విద్యార్థినిని అభినందించిన వారిలో బూత్ కమిటీ కన్వీనర్ కక్కిరాల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మండల నాయకులు రావు గంగాధరరావు, పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, సూరిబాబు, పెరుమాళ్ళ కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా కళారూపాలే ప్రజల్లో చైతన్యం కలిగిస్తాయి

**-వేముల కొండలరావు**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**

ప్రజలు నిత్యం పాడుకునే పాటలు, జానపద కళారూపాలే ప్రజల్లో గొప్ప చైతన్యం కలిగిస్తాయని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు అన్నారు. మంగళవారం పాల్వంచ పట్టణంలోని చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి పాటల శిక్షణ శిబిరం నిర్వహించారు. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు శనిగరపు శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి కాటూరి రాము నేతృత్వంలో ప్రారంభమైన శిక్షణ శిబిరానికి 23 మంది కళాకారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ దేశంలో ప్రజానాట్య మండలి (ఇప్టా) పేరుతో 1943 సంవత్సరంలో బొంబాయిలో ప్రారంభమై స్వాతంత్రం కోసం జరిగిన అనేక ఉద్య మాలలో వివిధ రాష్ట్రాల్లో కళారూపాలతో ప్రజలను చైతన్య పరచిందని తెలిపారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతం చేసిందన్నారు. దేశ



రాజధాని ఢిల్లీలో జరిగిన రైతు మహా ఉద్యమంలో ఇప్టా కళా ప్రదర్శనలతో కార్యక్రమాలు నిర్వహించిందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షకులుగా సీనియర్ కళాకారులు కె. రాందాస్, పాల్వంచ మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల రాంబాబు, కేలోత్ కృష్ణ, స్వరూప, కొమరయ్య, లక్ష్మి, రాజేశ్వరి, సంజీవరావు, సత్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువ మందికి ఉపాధిని కల్పించే గ్రానైట్ పరిశ్రమను ప్రోత్సహించాలి

**-ఖమ్మం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ**
**- హడాక్ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్ విజ్ఞప్తి**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



ఆగస్టు 5 ఖమ్మం జిల్లాలో సింగరేణి ఆర్టీసీ కంటే ఎక్కువ మందికి ఉపాధిని కల్పించే గ్రానైట్ పరిశ్రమలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి అని వడ్డెం.విజయ్ ఒక ప్రకటనలో తెలియజేశారు ప్రభుత్వం గ్రానైట్ పరిశ్రమను ఆదాయం వనరులు దృష్టితో కాకుండా అన్ని వర్గాల వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దానిలాగా పరిగణలోకి తీసుకోవాలి ఇప్పుడు ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాల వలన అసలే గ్రానైట్ పరిశ్రమలు సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది మరలా ఇప్పుడు అధిక పన్నులు వేసి గ్రానైట్ యజమానులను పెనం మీద నుంచి పోయిలో వేసినట్లు అయినది దానివలన పరిశ్రమలు మూతపడే అవకాశం ఉన్నది కావున తక్షణమే ప్రభుత్వం ఈ నిర్ణయాలను మార్చుకొని గ్రానైట్ పరిశ్రమల మీద అధిక పన్నులను తగ్గించాలి అలాగే ప్రభుత్వ స్థలాలలో ఉన్న క్వారీలను యాక్షన్ పద్ధతిలో కాకుండా పాత పద్ధతిలో లీజులు ఇచ్చి గ్రానైట్ పరిశ్రమని ఆదుకోవాలి మన పక్క రాష్ట్రం ఆంధ్రాలో మైనింగ్ పాలసీలను పాత పద్ధతిలో కొన సాగించే విధంగా జీవోలను విడుదల చేయడం వలన అక్కడ పరిశ్రమ యజమానులు ఉత్సాహంతో కొత్త యూనిట్లు పెట్టడానికి కూడా ముందుకు వస్తున్నారు దానివలన అక్కడ ఎక్కువ మందికి ఉపాధి కలుగుతుంది అలాగే మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఖమ్మం జిల్లాలో ఎక్కువమందికి ఉపాధిని కల్పించే పరిశ్రమను ఆదుకోవాలని ఖమ్మం జిల్లా మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

# డయల్ 100 ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య ప్రతినిధి ఖమ్మం.**



సమాజంలో పెరిగిపోయిన నేర ప్రవర్తి నేపథ్యంలో ప్రజల ధన, మాన ప్రాణాల రక్షనే ధ్యేయంగా ఏర్పాటు అయినా డయల్100 కు జులై నెలలో 4151 కాల్స్ వచ్చాయని వాటిపై 113, ఎఫ్ ఐ ఆర్ లు నమోదు నమోదు చేశామని వీటిపై మహిళలపై వేదింపులు-05, దొంగతనాలు-15, సాధారణ ఘాతకాలు-38, ఆక్సిడెంట్లు 17, అనుమానస్పద మరణాలు -2, ఇతర కేసులు-36 అని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు కొంతమంది వ్యక్తులు 100 గురించి అవగాహన లేకపోవడం వలన ఫేక్ కాల్ చేస్తున్నారని అలా చేయవద్దని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే 100 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయం అన్ని వేళల్లో 24%ఇ%7 పొందవచ్చునని తెలిపినారు

# కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐగా గడ్డం ప్రవీణ్ కుమార్ నియామకం

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**



కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐగా గడ్డం ప్రవీణ్ కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఇప్పటి వరకు డిసిఆర్బి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించిన ప్రవీణ్ కుమార్, తన విధుల్లో ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా కోర్టు పర్యవేక్షణ విధుల నిర్వహణలో ఆయన చూపిన నైపుణ్యానికి గుర్తింపుగా, గత నెల జూలై 15న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఇటీవల ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నరేష్ కుమార్ కు పదోన్నతి లభించడంతో, ఖాళీ అయిన స్థానంలో గడ్డం ప్రవీణ్ కుమార్ నియమించారు.

# విశిష్ట సేవకు ప్రశంసలు...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-**




మండలంలోని ఎర్రగుంట ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెంట్లం ఉప ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న పొన్నారి విశిష్ఠ సేవలందించిన ందుకు విశిష్ట సేవా పత్రానికి ఎంపికైంది. ఆమెకు మంగళవారం నాడు జిల్లా లోని ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారి ప్రియాంక అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ప్రవేశపెట్టిన అస్పిరేషన్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రాంలో భాగంగా అమలు చేస్తున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన అధికారులను గుర్తించి ప్రశంస పత్రాలు అందజేస్తారు. ఆ కార్యక్రమంలో భాగంగా పిహెచ్సి పరిధిలోని పెంట్లం ఏఎన్ఎం ని ఎంపిక అయినందుకు హర్షిస్తున్నామన్నారు.

# విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు క్యాష్ రివార్డు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఉత్సాహంతో పనిచేసే పోలీస్ సిబ్బందిని మరింత ప్రోత్సహిస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఇటీవల జిల్లాలో గంజాయి వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కష్టపడి పనిచేసిన టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎస్ కె. ఖాసీంఅలీ, కానిస్టేబుల్ వి.గోపి, యం.సతీష్ లను పోలీస్ కమిషనర్ అభినందించి, క్యాష్ రివార్డు అందజేశారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... 33 గంజాయి కేసుల్లో 120 మంది నిందుతులను అరెస్ట్ చేయడంలో,192 కేజీల గంజాయి పట్టుకోవడంలో ఈ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని తెలిపారు.ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ.. సమాజరక్షణ కోసం అంకితభావంతో భాధ్యతలు నిర్వహిస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

## బోడేపూడి పోరాట స్ఫూర్తితోనే ప్రజా ఉద్యమాలు



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): మధిర మాజీ ఎమ్మెల్యే, సిపిఎం శాసనసభాపక్ష నాయకులు కీ. శే. బోడపూడి వెంకటేశ్వరరావు స్ఫూర్తితోనే ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో బోడేపూడి వెంకటేశ్వరరావు 28వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బోడెపుడి వెంకటేశ్వరరావు ఆశయ సాధన కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆయన ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో మధిర నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిందన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో అమరజీవి బోడిపూడి వెంకటేశ్వరరావు వర్ధంతిని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు పారుపల్లి పూర్ణచంద్రరావు, మందడపు రామారావు, ఉప్పర శీను, బంక శీను ఏసుపోగు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి బోడేపూడి స్ఫూర్తితో రైతాంగ ఉద్యమం నిర్మాణం

**-గోదావరి జలాలు తరలింపు కోసం సీతారామ ప్రాజెక్ట్ సత్వరమే పూర్తి చేయాలి**

**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు**



వైరాసూర్యమేజర్ న్యూస్ః- మధిర మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు, సిపిఎం శాసనసభాపక్ష నేత అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు స్ఫూర్తితో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం రైతు ఉద్యమాన్ని నిర్మించాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వైరా మండలం గోలెన్ పాడ్ గ్రామం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బోడేపూడి వెంకటేశ్వరరావు 28 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో రాంబాబు, శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో కోరియర్ గా బాధ్యతలు నిర్వహించారు అని, వైరా ప్రాంతంలో విద్య వ్యాప్తికి కృషి చేశారు, ప్రజలకు వస్తున్న అనేక జబ్బులు అనారోగ్యాలకు కారణం సరైన మంచినీటి సౌకర్యం లేకపోవడమే నేను గమనించి 1995 96 సంవత్సరాలలో వాటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొదటి సుజల స్రవంతి పథకాన్ని వైరా రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేయించి మధిర నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు శుద్ధి చేసిన మంచినీరు అందించిన ఘనత బోడేపూడి ది అన్నారు, ఖమ్మం జిల్లా లో సాగు నీటి ప్రాజెక్టు లో నిర్మాణం కోసం సాగు నీరు చివరి భూములకు అందించే విధంగా, గిట్టుబాటు ధరలు, బ్యాంకు రుణాలు సహకార సంస్థలు బలోపేతానికి కృషి చేసిన త్యాగజీవి అని అన్నారు, శ్రామిక వర్గాల తోపాటు మధ్యతరగతి ప్రజలు ఉద్యోగ వర్గాల ఆదరాభిమానాలు చూరగొన్న ప్రజాప్రతినిధి బోడేపూడి అని అన్నారు. ముందుగా బోడేపూడి చిత్రపటానికి అమరనేని అప్పారావు, కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ చిత్రపటానికి నల్లమోతు వెంకటనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు వెంపటి రాజా, ఆళ్ళ శ్రీనివాస్, చంద్ర ప్రసాద్,నల్లమోతు రాజా బాబు,కంచర్ల శ్రీనివాసరావు , పద్మా, రేణుక, చంద్ర రాము, వల్లమూడి మధు ,వెంపటి సత్యం, నల్లమోతు లక్ష్మి నారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు చివరి తేదీ ఆగస్టు 8

**-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగం పేట, రామంతాపూర్ లలో 1వ తరగతిలో ప్రవేశమునకు చివరి తేదీ ఆగస్టు 8 అని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, మసబ్ ట్యాంక్, హైదరాబాద్ వారు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగం పేట , రామంతాపూర్ నందు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్) నందు అడ్మిషన్ కొరకు ఖమ్మం జిల్లాకు (2) సీటు కేటాయించడం జరిగిందనీ,ఖమ్మం జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగం పేట రామంతాపూర్ లో అడ్మిషన్ కొరకు వివరాలు కింది విధంగా ఉన్నాయి.విద్యార్థి జూన్, 1, 2018 రోజు నుండి మే, 31, 2019 మధ్య పుట్టి ఉండవలెను.దరఖాస్తు ఫారంలుఎస్.సీ అభివృద్ధి శాఖ కార్యాలయం, రూమ్ నెం. 34, సెకండ్ ఫ్లోర్, కలెక్టరేట్ సముదాయం, వెంకటాయ పాలెం , ఖమ్మం నందు లభిస్తాయని,ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగం పేట రామంతాపూర్.పూర్తి చేసిన దరఖాస్తులు08, ఆగస్టు 2025 సాయంత్రం 5:00 గంటల లోపుఎస్సీఅభివృద్ధి శాఖ కార్యాలయం, రూమ్ నెం.34, సెకండ్ ఫ్లోర్, కలెక్టరేట్ సముదాయం వి.వి. పాలెం, ఖమ్మం నందు సంబంధిత ధ్రువీకరణ పత్రములు జతచేసి ఉప సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం, ఖమ్మం జిల్లా నందు సమర్పించాలని కోరారు. దరఖాస్తుతో జతరచవలసిన ధ్రువపత్రములు : 1) స్థానికత (నివాస )ధ్రువీకరణ పత్రము ( మీ సేవ ద్వారా జారీచేయబడినది )2) పుట్టిన తేది ధృవీకరణ పత్రము (మీ. సేవ / మునిసిపల్ కార్పొరేషన్ / ఈసిల్దార్ / మున్సిపల్ బోర్డు ద్వారా జారీచేయబడినది)3) ఆదాయ ధృవీకరణ పత్రము (తల్లి దండ్రుల కుటుంబ వార్షిక ఆదాయం రురల్ ప్రాంతం వారికి రూ. 1,50,000/- అర్బన్ ప్రాంతం వారికి రూ. 2,00,000/- మించరాదు . ధ్రువీకరణ పత్రము మీ సేవ ద్వారా జారీచేయబడినది)4) కుల ధ్రువీకరణ పత్రము మీ- సేవ ద్వారా జారీచేయబడినది. 5) రేషన్ కార్డు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ ని జతపరచవలెను. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగం పేట రామంతాపూర్ లలో అడ్మిషన్ కొరకు అర్హత గల విద్యార్థులను . 10 వ తేదీన లాటరీ ద్వారా డిస్ట్రిక్ లెవెల్ సెలక్షన్ కమిటీచే ఎంపిక చేయడం జరుగుతుందని,పూర్తిచేసిన దరఖాస్తులకు పైన తెలుపబడిన ధ్రువపత్రములు గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించి జతపరిచి సమర్పించాలని కోరారు.

## దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ

**- కాన్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది పై సీరియస్ అయినా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కళావతి భాయ్**



మధిర, సూర్య మేజర్ న్యూస్ : మధిర మండల పరిధిలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఖమ్మం డి ఎం అండ్ హెచ్ ఓ కళావతి భాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఓపీ,రిజిస్ట్రేషన్కౌంటర్, ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు,విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఫీల్డ్ లో ఉన్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి లోని రూమ్ లని పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు .అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఇచ్చిన టార్గెట్ ప్రకారం కాన్పులను వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించాలని పారామెడికల్ సిబ్బంది సమక్షంలో సీరియస్ గా తెలిపారు. మహాదేవపురం లో పల్లె దవఖాన నూతన భవనం సందర్శనం మండలం పరిధిలోని మహాదేవపురం గ్రామం లో దాతలు పుతుంభక రామసీతమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారు లు పుతుంభక సుభాష్ సోదరులు 25లక్షలు రూపాయల ఆర్థిక సహాయంతో నిర్మిస్తున్న పల్లె దవఖానా నూతన భవనాన్ని కళావతి భాయ్ సందర్శించి నిర్మాణదాతలు కు కృతజ్ఞతలు తెలియజేశారు త్వరలో ప్రభుత్వఅధికారులు ప్రజా ప్రతినిధులు చే ప్రారంభించి ఆరోగ్యశాఖ కు అప్పగించనున్న ట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో పీహెచ్ సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు, 2వ డాక్టర్ దివ్య లంకా కొండయ్య మిగతా ఆరోగ్య సిబ్బంది తో పాటు పల్లె దావఖాన్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

**- బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి**



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): గ్రామంలో పరిసరాల పరిశుభ్రతే ముఖ్యమని, వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రంగా ఉంటే తద్వారా రోగాలు దూరమవుతాయని బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి అన్నారు. మంగళవారం డ్రైడేలో భాగంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తమ పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు. నీటి నిల్వలు, నిత్యం మనం వాడి పడేసిన వస్తువులే దోమలకు నివాస కేంద్రాలు అని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా దోమల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే దోమల నివారణ సాధ్యం అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు చేపట్టే లబ్ధిదారులందరూ ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నామని, దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామని ఆమె తెలిపారు. వీధుల్లో చెత్త,చెదారాన్ని రోడ్ల వెంబడి పడవేయరాదని, రోడ్లపై పశువులను కట్టేయరాదని అన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తోటపల్లి స్వామి, సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, ఇందిరమ్మ పథకం ఇళ్ల లబ్ధిదారులు, పంచాయతీ సిబ్బంది మంద నాగరాజు, షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలి

## – తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కొండూరి నాగేశ్వరరావు

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని సిపిఐ అనుబంధ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బి కె ఎం యు) జిల్లా కార్యవర్గ సభ్యులు కొండూరి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం వ్యవసాయ కార్మికుల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు తో కలిసి మధిర డిప్యూటీ తాహశిల్దార్ కి మెమోరాడం అందించారు.ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతు లేకుండా వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ. 12,000 వెంటనే అమలు చేయాలని,ఉపాధి హామీ ఎన్.ఆర్.ఇ.జీ.ఎస్ లో పనిచేసిన వారే అర్హులనే ప్రభుత్వా నిబంధనలను ఉపసంహరించుకోవాలన్నారు.అలాగే వ్యవసాయ కార్మికులకు 50 సంవత్సరాలు దాటితే 6000 రూపాయలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాల న్నారు.ప్రస్తుతం పెన్షన్ లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ 2000 వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలకు పెంచుతామని, వికలాంగుల పెన్షన్ 3000 రూపాయలను 6 రూపాయలకు పెంచు తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలన్నారు.ఇంద్రమ్మ ఇండ్లు ప్రజాపాలన సదస్సులో ఇచ్చిన దరఖాస్తుతో సహా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని,సహజ ఆసహజ ప్రమాదాలకు గురై మరణించిన వ్యవసాయ కార్మిక కుటుంబాలకు 5 లక్షల రూపాయలు చెల్లించే విధంగా బీమా పథకం ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి రామాంజనం, తలారి రమేష్,జల్లా బ్రహ్మం, అన్నవరపు సత్యనారాయణ,పున్నవల్లి అప్పారావ ు,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలే శిశువుకు అమృత తుల్యం

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



తల్లిపాలే శిశువుకు అమృత తుల్యం అని అంగన్వాడి టీచర్లు మిరియాల రమాదేవి, కాసాని శిరీష, గుత్తా నాగమణి, అన్నె పోగు రత్నకుమారి లు అన్నారు. మంగళవారం స్థానిక బోనకల్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశ్య మన్నారు. అమ్మపాలు అమృతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని, ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని, తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయి. అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహాలు వీడి తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# మక్క రైతుకు దిక్కెవరు?

**-నమ్మించి నెట్టేట ముంచిన ఏజెంట్ -అడ్రస్ లేని ఆర్గనైజర్**

**-న్యాయం చేయాలంటూ స్టేషన్ మెట్లు ఎక్కిన రైతన్నలు**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



"సీడ్ విత్తనం" పేరిట విత్తన కంపెనీలు చేసిన మాయజాలం,నట్టేట ముంచిన నమ్మిన ఏజెంట్ మాయ మాటలలో పడి మక్క రైతుల నిండా మునిగిన ఘటన తల్లాడ మండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలో చోటుచేసుకుంది.అధిక దిగుబడి ఆశ చూపి,నిర్దిష్ట ధరకు కొనుగోలు చేస్తామని నమ్మబలికి, పెట్టుబడి సాయం చూపి కంపెనీలు,ఏజెంట్లు చేసిన మోసం వెరసి ముద్దునూరు రైతులకు శాపంగా మారింది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండలం ముద్దునూరు గ్రామానికి చెందిన రైతులకు ఇదే గ్రామానికి చెందిన దేవరపల్లి జగన్నాథం అనే ఏజెంట్ ఎకరానికి 40 క్వింటాల దిగుబడి వస్తుందని,దిగుబడి తగ్గితే నష్టపరిహారం అందిస్తానని,క్వింటా 30 వేల రూపా యలకు కొనుగోలు చేస్తామని,పెట్టుబడి సాయం అందిస్తానని నమ్మబలికి గ్రామానికి చెందిన 25 మంది రైతులకు రాశి (ఆడవిత్తనం), సిజేంట(మగ విత్తనం) రకానికి చెందిన మొక్కజొన్న విత్తనాలను అంటగట్టాడని తెలిపారు.

ఈ విత్తనా లను గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలలో సుమారు 80 ఎకరాల్లో సాగు చేయగా మూడు నెలల తర్వాత నకిలీ విత్తనాలతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయి,ఎకరానికి మూడు నుంచి పది క్వింటాల దిగుబడి మాత్రమే వచ్చిందని తెలిపారు. ఇదేమిటని ఏజెంట్ను ప్రశ్నిస్తే కంపెనీ నుంచి నష్టపరిహారం ఇప్పిస్తానని మాయమాటలతో కాలం వెల్లబుచ్చుకుంటూ వచ్చాడని తెలిపారు.మా ఊరి మనిషిని నమ్మితే మమ్మల్ని నట్టేట ముంచాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కంపెనీ గ్యారెంటీ ప్రకారం అగ్రిమెంట్ అవసరం లేదని కాటా వద్దే తూకం వేసి నగదు చెల్లిస్తానని నమ్మ పలికాడని రైతులు తెలిపారు.వాయిదాల మీద వాయిదాలు పెడుతుండటంతో విసుగుచెంది స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశామని రైతులు తెలిపారు. కంపెనీ,ఏజెంట్ చేసిన మోసాలకు తాము అప్పుల పాలయ్యామని, తమకు నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయాలని రైతులు బి కృష్ణారావు, వి హరీష్,కే నరసింహారావు,ఆర్ కొండలరావు,కే కృష్ణయ్య,శ్రీను, సాదు లక్ష్మణరావు,మంకెన గోపతి,కే సైదు రెడ్డి లు స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకట కృష్ణ ను కోరారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి బిడ్డలను అనువదొక్కుతున్నారు..

**-అణగదొక్కపడుతున్న ఆదివాసీలు**

**-కార్పోరేట్ సంస్థలకోసం గిరిజన చట్టాలు మార్పు**

**- గిరిజన సంఘం నేత వజ్జా రామారావు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 5)సింగరేణి మం డలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి బిడ్డలను అణగదొక్కుతు న్నారు. వారి హక్కులను అణచివేస్తు న్నారు. అడ ివిని నమ్ముకోని జీవిస్తున్న ఆదివాసీలను పాలకులు అణగదొక్కుతున్నారని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు విమర్శ్ంచారు. మంగళవారం కారేపల్లి మండలం ఎర్రబోడులో అదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆది వాసీ గూడెలలో అభివృద్ధికి దూరంగానే ఉంటున్నాయన్నారు. ఎస్టీ,ఎస్టీ సబ్ ప్లాన్ ఉన్నా ఆ నిధులు పక్కదారి పడుతుండటంతో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవటం లేదన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకుండా పారెస్టు అధికారులు అడ్డుపడుతున్నారని ఆరోప ించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అటవీ హక్కుచట్టంలో మార్పులు చేస్తూ అడవి నియమాలను తీసుకవస్తుందన్నారు.దీంతో అదివాసీలను అడవుల నుండి తరిమివేసి కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టపెట్టాలని కుయుక్తులు పన్నుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ లేక పోవటంతో ఈ ప్రాంత గిరిజనులు సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా హక్కుల దినంగా ప్రతి గిరిజన గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కుర్సం భద్ర కాళి, వజ్జా సామ్రాజ్యం, చరప ఈశ్వరి, వజ్జా అనంతమ్మ, వజ్జా లక్ష్మి, రత్నకుమారి, ర%ఖు%స్సీ, చరప సుశీల, వజ్జా లలిత పాల్గొన్నారు.ల

# ప్రజల నాయకుడు బోడేపూడి

**కల్లూరు ఆగస్ట్05(సూర్య న్యూస్):**



స్వర్గీయ బోడెపూడి వెంకటేశ్వరరావు 28వ వర్ధంతి సందర్భంగా కల్లూరు మండలం చింతలపూడి జగ్గయ్య భవనంలో సంస్మరణ సభ నిర్వహిం చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తన్నీరు కృష్ణా అర్జున్ రావు బోడేపూడి చిత్రపటానికి దండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతు ,కార్మిక ఉద్య మాలలో అగ్రగామిగా నిలిచిన కమ్యూనిస్టు నాయకుడు వెంకటే శ్వరరావు నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఆయన పాలేరు నుంచి బడిపంతులుగా జీవితం ప్రారంభించి, ప్రజా సమస్యలపై అంకిత భావంతో పోరా డారు. ఖమ్మం జిల్లా కార్యదర్శి ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా శాసనసభ మార్క్సిస్టు పక్ష నేతగా బాధ్యతలు నిర్వహించారు. వ్యవసాయ అభివృద్ధి సాగునీటి ప్రాజెక్టులు విద్యాసంస్థల స్థాపనలో ఆయన చేసిన కృషి ఓ మైలురాయిగా నిలిచిపోయింది ఆయన నీతి నిజాయితీ అభివృద్ధి పట్ల నిబద్ధత ఈరోజు రాజకీయాల్లో అరుదైన దృష్టాంతంగా నిలుస్తోంది నేటి సంక్లిష్ట రాజకీయ ఆర్థిక పరిస్థితుల్లో ఆయన చూపిన మార్గం ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి ,పార్టీ మండల కమిటీ సభ్యులు దోమతొట్టి పుల్లయ్య,క్రాంతికుమార్,మట్టా వెంకటక్రిష్ణ,కత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా విద్యాశాఖ అధికారి కి శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు జిల్లా నాయకులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం జిల్లా నూతన విద్యా శాఖా ధికారి గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా పరిషత్ డిప్యూటీ సి ఈ.ఓ నాగ పద్మజ ను పి.ఆర్.టి.యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ , ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు , జెడ్పీఎస్ గన్నవరం పి.జీ.హెచ్.ఎం చావా శ్రీనివాస రావు ,జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్ ,ఖమ్మం టౌన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పుసులూరి శ్రీనివాస రావు ,శాంతా రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ నూతన డి.ఈ.ఓ తో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల ప్రమోషన్ షెడ్యూలు ను సకాలం లో ఎటువంటి తప్పులు లేకుండా,అర్హులు అయిన వారి తో పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా లో చూపించిన ఖాళీలను మొత్తం పూర్తి చేయాలని,ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

# భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలి

-సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని ఖండిస్తున్నాం
-గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టొద్దు
-బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఎస్టీ జాబితా నుండి లంబాడా లను తొలగించాలని భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావుతో పాటు మరికొంతమంది కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాన్ని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మరోసారి గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి వైరాన్ని పెంచే విధంగా పాలకులు చేస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మంత్రులకు, ముఖ్యమంత్రికి, తెలియకుండా పిటీషన్ వేయడం అసాధ్యం అని అన్నారు.ప్రభుత్వం స్పందించి వెంకట్రావ్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడానికి బంజారాల మద్దతు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత వారిని విస్మరిస్తోందన్నారు. బంజారాలకు మంత్రి పదవి ఇవ్వకుండా నామమాత్రపు పదవులిచ్చి అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. లగచర్ల ఘటనను మనసులో పెట్టుకుని రేవంత్‌రెడ్డి కావాలనే లంబాడీలపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. వెంటనే తెల్లం




వెంకట్రావ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బంజారా సీనియర్ నాయకులు బాణోత్ కిషన్ నాయక్, అడ్వకేట్ జెఏసి నాయకులు ధరావత్ వీరన్న నాయక్, ధరావత్ ప్రసాద్ నాయక్, జర్పుల బాలకృష్ణ నాయక్, బాణోత్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 33కెవి లైన్ ప్రారంభించిన జిల్లా విద్యుత్ శాఖ అధికారి

**కల్లూరు ఆగస్ట్05(సూర్య న్యూస్):**



కల్లూరు నుండి 33/11కె.వి. బత్తులపల్లి విద్యుత్ ఉపకేంద్రము 39 లక్షల రూపాయల అంచనా వ్యయముతో చేపట్టి, పూర్తిచేసిన 33 కె.వి. లైను ను ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇనుగుల శ్రీనివాస చారి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇనుగుల శ్రీనివాస చారి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన 33 కె.వి. లైన్ వల్ల 33/ 11కె.వి. బత్తులపల్లి విద్యుత్ ఉపకేంద్రము పరిధి లోని 10 గ్రామములకు సంబంధించిన సుమారు 3000 మంది విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా అంతరాయములు తగ్గటమే కాక విద్యుత్ సరఫరా లో ఓల్టేజి మెరుగు పడటం వలన వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ లునావత్ రాములు, కల్లూరు సహాయ ఇంజనీర్ పి. వెంకట్ కల్లూరు విద్యుత్ శాఖ సిబ్బంది బత్తులపల్లి గ్రామ ప్రజలు తరితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగుపై అవగాహన సదస్సు..

– పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి. అపర్ణ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం న ఎం. వెంకటయపాలెం గ్రామం లో ఆయిలపామ్ సాగు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది మరియు ఎం వెంకటయపాలెం పరిధిలో గల ఇతర ఆయిలపామ్ మరియు బొప్పాయి తోటలను సందర్శించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. రైతుల్ని భారీ ఎత్తుగా ఆయిల్ ఫామ్ సాగుతో రైతు సంపాదన స్థాయికి పెంచుతుంది.ఇట్టి కార్యక్రమంలో పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి అపర్ణ , మండల వ్యవసాయ అధికారి %జీ%. ఉమానగేష్ మరియు ఎఈఓ వంశీ ,గోద్రెజ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ అజయకుమార్ మరియు రైతులు సత్యనారాయణ , జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితుల ఆధారంగా వేతన జీఓ సవరించాలి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాల జీవొని సవరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. తన్నీరు కృష్ణార్జునరావ్ అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం వి‌ఎం బంజర గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల ఆధారంగా కనీస వేతన జీవో సవరించి అమలు చేయాలన్నారు. రెండు సంవత్సరాలకు బదులు ఐదు సంవత్సరాలకు మార్పు చేయడం జరిగిందని , కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ ఈ 12 సంవత్సరాల కాలంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల జీవో సవరించే అమలు చేయలేదని అన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతన చట్టాన్ని సవరించి వ్యవసాయ కార్మికులకు రోజు కూలి రూ. 600లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.



సంఘం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పోరాటాలు చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెం టనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న పోడు హక్కుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విటల్, గాయం తిరుపతిరావు, చిమటా విశ్వనాథం, కువారపు లక్ష్మణరావు, మన్నేపల్లి రామారావు, పులి కృష్ణయ్య పాల్గొన్నారు.

# పాలకుల అవినీతి పాపమే పేదరికం

– బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణ కుమార్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
పాలకుల అవినీతి అక్రమ సంపాదన లంచగొండితనంతో దేశంలోని నలభై శాతం జనాభా ఒక్కపూట కడుపునింపుకొని, రెండూ పూటలు ఆకలితో అలమటిస్తున్న పేదరికంలో మగ్గుతున్నారని బి కే ఎన్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ అన్నారు. బి కే ఎం యు ఖమ్మం జిల్లా సమితి ఇచ్చిన జిల్లా వ్యాప్త పిలుపు మేరకు ఖమ్మం రూరల్ రెవెన్యూ కార్యాలయంలో వ్యవసాయ కార్మికుల సమస్యలుపై



ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తహసిల్దార్ రాంప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రధాన భూమిక పోషించేది వ్యవసాయ కార్మికులేనని వారి పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి వ్యవసాయ కూలీ మహిళలందరికీ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12,000 ఇవ్వాలని 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ 6000 ఇవ్వాలన్నారు. వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు పెంచుతామన్న ప్రభుత్వ హామీలు నిలబెట్టుకోవాలన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఒకే విడతలో ఇవ్వాలని ఇంటి స్థలం లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు సహజ అసహజ ప్రమాద మరణాలకు గురైన వారికి ఐదు లక్షల రూపాయలు బీమా వర్తించే విధంగా ప్రభుత్వ పథకం అమలు చేయాలని భూమిలేని వ్యవసాయ కూలీలకు కూలి భరోసా సంవత్సరానికి 40,000 ఇచ్చి ఆదుకోవాలని. భూమిలేని పేదలకి ప్రభుత్వ భూములను గుర్తించి భూ పంపిణీ చేయాలన్నారు. పేద ప్రజలందరికీ రేషన్ షాప్ ద్వారా నెలకు సరిపడా నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ చేయాలని. పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని. వ్యవసాయ కూలీలందరికీ ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించే విధంగా ప్రభుత్వం భరోసా ఇవ్వాలని వ్యవసాయ కూలీలను పేద ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలది అని పాలకులు గుర్తు ఎరగాలని ఆయన అన్నారు. దోపిడీ లేని నవ సమాజం కోసం పేద ప్రజలు పోరాటాలు నిర్వహించాలని అప్పుడే పేదరికం లేని సమాజం ఏర్పడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బి కే యం యు జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని సీతారాములు. జిల్లా నాయకులు బట్టు బాబురావు. మండల నాయకులు బండి మాధవరావు. దాసరి పున్నయ్య. కల్లెం ముత్తయ్య. కొత్తకొండ సీతారాములు. మోటాం సైదులు తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ భూములను పరిరక్షించాలి

**-ఖమ్మం జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ ముస్లిం మహిళల**

**-అడహక్ కమిటీ కార్యదర్శి నజ్నీన్, కోశాధికారి నస్రీన్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మంలోని వెలుగుమట్ల శివారు గొల్లగూడెం గ్రామ పరిధిలో ఈద్గా, ఖబరస్తాన్‌తో పాటు వీటిపక్కనున్న సర్వే నెంబర్ 431, 432, 425 సర్వే నెంబర్లలోని సుమారు 350 కోట్ల విలువ చేసే వక్ఫ్ భూమిని కొంతమంది ప్రయివేట్ భూమిగా చూపిస్తూ జిల్లా అధికారుల అండతో కాజేస్తున్నారని ఖమ్మం జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ కొరకు ముస్లిం మహిళల అడహక్ కమిటీ కార్యదర్శి నజ్నీన్, కోశాధికారి నస్రీన్ ఆరోపించారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముస్తాఫానగర్‌లో సర్వే నెంబర్ 481, 482, 483, 484, 485లలో సుమారు 15 ఎకరాల 24 కుంటల భూమి ఉందని, వీటికి సంబంధించిన ముతవల్లీలు, వారి వంశీకులు కలిసి అక్రమంగా అమ్ముకున్నారని తెలిపారు. అలాగే వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం పరిధిలో మొత్తం 72.29 కుంటల భూమి ఉందని తెలిపారు. ఈ భూములలో ముస్లింల ప్రార్థనా స్థలం, ఖబరస్తాన్ ఉన్నాయని, వీటికి ఎలాంటి నష్టం జరిగినా ముస్లింల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు. వెలుగుమట్ల రెవెన్యూలోని 431 సర్వే నెంబర్ సుమారు 12 ఎకరాల 34 కుంటల భూమి ఉందని, దీనిలో 4 ఎకరాల 11కుంటల భూమిని వక్ఫ్ భూమి కాదని వక్ఫ్ ఇన్స్‌పెక్టర్ ఆడిటర్ ఎన్‌ఓసి ఆర్డర్ రాసి ఇచ్చారని చెప్పి అమ్మేందుకు ఓ వ్యక్తి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ ఇన్స్‌పెక్టర్ కనుసైగలతో సర్వే నెంబర్ 425లో ఓ బిల్డర్ భవనాన్ని నిర్మించారని తెలిపారు. ఈ విషయమై కలెక్టర్‌కు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌కు ఆధారాలు సమర్పించామని తెలిపారు. వెంటనే ఈ భూమిని ఆక్రమణ దారుల నుండి కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో నసీమా ఆర్సి, తరుణం ఫాతిమా, రఫియా, జరీనా, అనీఫా, ఆఫ్రిన్, మెహ్రాజ్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు కు అశ్రునివాళి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 5 :**

బోడెపూడి వెంకటేశ్వరరావు 28వ వర్ధంతి సందర్భంగా చింతలపూడి జగ్గయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు వారి ఫోటోకు దండ వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతు ,కార్మిక ఉద్యమాలలో అగ్రగామిగా నిలిచిన కమ్యూనిస్టు నాయకుడు వెంకటేశ్వరరావు నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఆయన పాలేరు నుంచి బడిపంత ులుగా జీవితం ప్రారంభించి ప్రజా సమస్యలపై అంకితభావంతో పోరాడారు ఖమ్మం జిల్లా కార్యదర్శి ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా శాసనసభ మార్క్సిస్టు పక్ష నేతగా బాధ్యతలు నిర్వహించారు. వ్యవసాయ అభివృద్ధి సాగునీటి ప్రాజెక్టులు విద్యాసంస్థల స్థాపనలో ఆయన చేసిన కృషి ఓ మైలురాయిగా నిలిచిపోయింది ఆయన నీతి నిజాయితీ అభివృద్ధి పట్ల నిబద్ధత ఈరోజు రాజకీయాల్లో అరుదైన దృష్టాంతంగా నిలుస్తోంది నేటి సంక్లిష్ట రాజకీయ ఆర్థిక పరిస్థితుల్లో ఆయన చూపిన మార్గం ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి ,పార్టీ మండల కమిటీ సభ్యులు దోమతొట్టి పుల్లయ్య,క్రాంతికుమార్,మట్టా వెంకటక్రిష్ణ,కత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పిస్తున్న

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల తాసిల్దార్ కు వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వం రావు మాట్లాడుతూ.. .ప్రభుత్వం ఎన్ని కల్లో ఇచ్చినా వాగ్దానాలను అమలు చేయడం లో విప్లమయ్యారు అని పేర్కొన్నారు.వ్యవసాయ కార్మికులకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ అమలు చేయాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కాశబోయిన అయోధ్య,నాయకులు మద్దెల కాలాస్త్రి,బండి నరసింహారావు,పల్లపు వీరభద్రం,గుడిమెట్ల శ్రీనివాసరావు,బడుగు మాధవరావు,మాడు శ్రీనివాసరావు,వల్లపు వీరబాబు,పల్లపు ఆదినారాయణ, చెన్నబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న కలెక్టరేట్ నందు టెస్కో స్టాల్ ఏర్పాటు..

## డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ బొట్టు వెంకటేశ్వర్లు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 7 న (గురువారం) ఖమ్మం కలెక్టరేట్ లో టెస్కో స్టాల్ ను ఏర్పాటుచేస్తున్నట్లు చేనేత డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ బొట్టు వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అన్ని రకాల వస్త్రాలపై 30 శాతం, రాజ్ కోట్ ఇక్కత్ సిల్క్ చీరలపై 40 శాతం, ఎంపిక చేసిన వస్త్రములపై 50 శాతం ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ అన్నారు. టెస్కో చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి, కాలుష్యాన్ని పర్యావరణాన్ని రక్షించి, చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడమే కాక, రాష్ట్రంలో లక్షలాది మంది చేనేత కార్మికులకు పని కల్పించి, చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు.



**ఎర్రపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తెలంగాణ తిరు పతిగా ప్రసిద్ధి గాంచిన జమలా పురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గత రెండు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్సవాలు మంగళవారం మూడో రోజు జరిగిన పూర్ణహుతి, చక్రస్నానంతో ముగిశాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ తెలిపారు.అందులో భాగంగా పవిత్ర విసర్జన, ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి,చక్రస్థానంతో పవిత్రోత్సవములు ముగిసినవి.స్వామివారి ప్రాతకాల అర్చన అనంతరం యాగశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలో స్వా మివారికి అనుస్థానములు, హెూమములు నిర్వహిం చారు.గత మూడు రోజులుగా పూజలు అందుకుంటున్న పవిత్రములను భక్తులకు అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు,ఆలయ పర్యవేక్షకులు కే విజయ కుమారి,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,వేద పండితులు,ఆలయ ఉప ప్రధాన అర్చకులు మురళీమోహన్ శర్మ, వార్షిక పవిత్రోత్సవము లకు సహకరించిన హైదరాబాద్ వాస్తవ్యులు బృందావనం వెంకట సుబ్బారావు,అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజా వేదిక ను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సంబంధించిన సామాజిక తనీఖీ ప్రజా వేదిక కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలోని ఈజీ ఎస్ కార్యాల యం లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ యం.యర్రయ్య తెలిపారు. మంగళవారం తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో ఏప్రిల్-1, 2024 నుంచి 31,మార్చి 2025 వరకు జరిగిన పనుల పై సామాజిక తనీఖీ ప్రజా వేదిక ను నిరవహించనున్నట్లు తెలిపారు.ఆయా గ్రామాలలో జూలై 25 నుంచి ఆగస్టు 5 వరకు 32 గ్రామ పంచాయతీలలో క్షేత్ర స్థాయిలో సామాజిక తనీఖీ సిబ్బందిచే నిర్వహించిన తనీఖీ నివేదిక లపై బుధవారం ఉదయం 10 గంటలకు ప్రజా వేదిక ను నిర్వహించనున్నట్లు తెలిపారు.కావునా ఉపాధి హామీ పథకం కూలీలు, మేట్లు,సంబంధిత అధికారులు. ప్రజాప్రతినిధులు సకాలంలో హజరు కావాలని కోరారు.ఈ సమావేశంలో ఈజిఎస్ ఏపీవో.ఆర్.సునిత, ఈసీ శేషగిరిరావు లు ఉన్నారు.

## దాతృత్వం చాటుకున్న స్ఫూర్తి ఫౌండేషన్

**-స్ఫూర్తి పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 5 :**




స్థానిక మున్సిపాలిటీ మండల ప్రాథమిక పాఠశాల,జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో స్ఫూర్తిపౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు స్వేచ్ఛ ఐ కేర్ అప్టికల్ ఎస్ నాగేశ్వరావు ఆప్తాలమిక్ 312 మంది విద్యార్థులకు,ఉపాధ్యాయులకు కంటిపరీక్షలు జరిపారు వీరిలో ఇరవై ఐదు మంది విద్యార్థులకి కళ్ళజోడు అవసరం అని గుర్తించారు ఆ కళ్ల జోడులను విద్యార్థులకు స్ఫూర్తి పౌండేషన్ ద్వారా అందిస్తామని స్ఫూర్తి పౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు తెలియజేశారు విద్యార్థులకి కంటి సమస్య లపై తీసుకోవలసిన జాగర్తలు అవగాహన కలగజేశారు ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరకా రామారావు మామిడాల.వెంకటేశ్వరావు,అనిత కుమారి,ఫణి శంకర్ రెడ్డి,వేణి స్ఫూర్తి పౌండేషన్ వాలంటీర్స్ఉబ్బన,బాబురావు,గంపల.శ్రీనివాసరావు,ముజీమ్ ,మర్రెల. వెంకటేశ్వరావు పాల్గొన్నారు.ఉచిత కంటి పరీక్షలు చేసిన ఎస్.నాగేశ్వరావు కి స్ఫూర్తి పౌండేషన్ చైర్మన్.శ్రీవ్యాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళలందరికీ ఆత్మీయ భరోసా రూ.12వేలు ఇవ్వాలి......

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

భూమిలేని వ్యవసాయ కార్మిక మహిళందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12వేలు ఇవ్వాలని వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సింగారవు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం చింతకాని మండల సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సింగారవు సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు 50 సంవత్సరాలకు వృద్ధావ్య పెన్షన్ రూ.6వేలు ఇవ్వాలని, ప్రస్తుత పెన్షన్ దారులకు రూ.2వేల నుంచి రూ.4వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, స్థలం లేని వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి వాలని కోరారు. గ్రామాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించి భూమిలేని కుటుంబాలకు భూ వంపిణీ చేయాలనీ, పేద ప్రజలందరికీ నెలకు సరివడా నిత్యావసర సరుకులు చౌకదుకాణాల ద్వారా వంపిణీ చేయాలన్నారు. 2023 ఎన్నికలలో వాగ్దానాల ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తక్షణమే



ఎన్నికల హీమీలను అమలు చేయాలని లేని వక్షంలో వ్యకాస ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్రెడ్డి ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ చింతకాని మండల కార్యదర్శి దూసరిగోపాలరావు, సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు గోగుల ఆదినారాయణ, షేక్ దస్తగిరి, పెద్ద వెంకటి, అమరయ్యా, రాజేష్, నక్కనబోయిన శ్రీను, ఎన్ శ్రీను పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందించిన

### -కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావెళ్ల కృష్ణారావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు, రేషన్కార్డులు అందించాలని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కోరారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు,మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు కలిసి వినతి పత్రం ను అందించారు. మండలం లోని వివిధ గ్రామాలలో రేషన్కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని కోరారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను అర్హత కలిగిన వారికి అందించాలని కోరారు. నేలకొండపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తరలించకుండా కొనసాగించి..మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని కోరారు. అదే విధంగా వివిధ సమస్యల ను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. మంత్రి చొరవ తో పాలేరు లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పట్లనిర్లక్ష్యం చేయవద్దు..!

### -ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### -మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది, -యం పి డి ఓ. జి. రవీందర్

**కామేపల్లి సూర్య మేజర్ సూర్య న్యూస్**

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని. కామేపల్లి ఎంపీడీఓ జి రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గోవింద్రాల లో ప్రత్యేక పారిశుధ్య పనులను అయన పరిశీలించారు. సీజనల్ లో వచ్చే వ్యాధులను దరిచేరనీయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రజలను చైతన్యం చేసేందుకు పంచాయతీ సెక్రటరీలు పారిశుధ్య పనులను గ్రామాలో యుద్ధ ప్రాతిపధికన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇళ్ల ముందు చెత్త చెదారం వేయవద్దని అన్నారు. రహదారుల పై పశువులను కట్టేయటం వలన అనేక అనర్ధాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలు




సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. మండలంలో పారిశుద్ధ్యం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో. పంచాయతీ సెక్రటరీలు వినయ్. డి. వసంత. ఆర్. నరసింహ. తదితరులు పాల్గొన్నారు.

## ఖతీజాబేగంపై చర్యలు తీసుకోవాలి

### -సంస్థకు ఎన్నికలు నిర్వహించాలి
### -ది గాడ్ థెరిస్సా మహిళా మండలి సభ్యురాలు నాగరాణి, ఉమ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఎగ్జిక్యూటీవ్ కమిటీకి సంబంధం లేని వ్యక్తిని సంస్థ ట్రెజరర్గా నియమించి ఖాతాను ఓపెన్ చేసి ఐదేళ్లుగా మోసం చేస్తున్న ది గాడ్ థెరిస్సా మహిళా మండలి అధ్యక్షురాలు ప్రెసిడెంట్ ఖతీజాబేగంపై చర్యలు తీసుకోవాలని మహిళా మండలి సభ్యురాలు నాగరాణి, ఉమ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థలో జరుగుతున్న మోసాలపై తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీకి, జిల్లాలోని డిఏపిసియుకు, కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, ఈ కేసును ఇల్లందు సిఐకి బదిలీ చేశారని తెలిపారు. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఇప్పుడు సంస్థకు ఎన్నికలు నిర్వహిస్తామంటూ కార్యవర్గ సభ్యులకు తెలియకుండా ప్రెసిడెంట్ ఏకపక్ష నిర్ణయంతో ఎన్నికల నోటీసులను జారీ చేశారని పేర్కొన్నారు. సంస్థలో జరుగుతున్న అన్యాయాలు, ఆర్థిక లావాదేవీలకు మణుగూరు ప్రాజెక్టు మేనేజర్ సాగర్ రెడ్డి, ఖమ్మం డిపిఎం సత్యకుమార్ అండదండలున్నట్లు ఆరోపించారు. ఫోర్జరీ సంతకం చేశానని తప్పును అంగీకరించి లెటర్ రాసి ఇచ్చి ఖతీజాబేగం ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హురాలని తెలిపారు. వెంటనే ఆమెపైనా, ఆమెకు సహకరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో సంస్థ సభ్యులు పద్మ, రాణి, రమ, లక్ష్మీ , సంజన తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా పసికందులపై ఇజ్రాయిల్ దాష్టికం ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 5)పాలస్తీనాపై ఇజ్రాయిల్ రాకెట్ దాడులతో పసికందులు,మహిళలు బలవుతున్నారని ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి విమర్శించారు. పాలస్తీనాపై అమెరికా ప్రోత్సహంతో ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ పాలస్తీనాకు సంఘీబావంగా ఐద్వా ప్రచారకార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా కారేపల్లిలో మంగళవారం ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా కొండబోయిన ఉమావతి మాట్లాడుతూ పాఠశాలలో ఆసుపత్రులు జన సందోహాల పై యుద్ధ విమానాలు రాకెట్ దాడులు బాంబులు వర్షం కురిపిస్తూ ఇజ్రాయిల్ మారణ హెూమం సఅష్టిస్తుందన్నారు. యుద్ధంలో ప్రజలు మృతి చెందటం, తినడానికి తిండి దొరకక ఆకలి చావులు పెరిగిపోతున్నాయన్నారు. ఇజ్రాయిల్ అమానుష్య చర్యలు ఖండిస్తూ పాలస్తీనా సంఘీభావంగా ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మంలో నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు పచ్చిపాల గురులక్ష్మి, జూపల్లి లక్ష్మి, శ్యామల, రమ్య మౌనిక ఇతరులు పాల్గొన్నారు.



## నేను పరిశుద్ధుడను మీరు పరిశుద్ధులై ఉండుడి

### దైవ వర్తమానికులు రెవరెండ్.ఏ.సుదర్శన్ రావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నేను పరిశుద్ధుడను మీరు పరిశుద్ధులై ఉండుడి అని ఏసుక్రీస్తు సెలవు ఇచ్చిన విధముగా మనమందరము ఆ రీతిగా ఉండాలని దైవ వర్తమానికులు పాస్టర్ అందుగుల సుదర్శన్ రావు కోరారు. మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో జరిగిన నేలకొండపల్లి పాస్టర్ ఫెలోషిప్ మీటింగులో పాస్టర్.ఏ.సుదర్శన్ రావు వాక్య సందేశాన్ని అందిస్తూ...ప్రభువైన ఏసుక్రీస్తు చెప్పిన విధముగా...నేను పరిశుద్ధుడను మీరు పరిశుద్ధులై ఉండుడని ప్రభువు సెలవిచ్చిన విధముగా మనం అందరము ఆ రీతిగా ఉండాలని కోరారు. ప్రతి సేవకుడు క్రీస్తు సైనికుడిగా పని చేయాలని వెల్లడించారు. తన్ను తన్ను తగ్గించుకుంటూ ఏసుక్రీస్తు నామాన్ని ఏచ్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల్లో క్రీస్తు సువార్తను ప్రకటిస్తున్న సేవకులు పాల్గొని ప్రార్థించారు.

# వాణి వివేకానంద విద్యార్థులకు బహుమతులు




వైరాసూర్యమేజర్ న్యూస్:-

ఖమ్మం ఎం బిగార్డెన్లో జరిగిన కరాటే పోటీలలో విజయం సాధించిన వైరా వాణి వివేకానంద విద్యార్థులు జి.కోమలి (నాలుగవ తరగతి), బి. మనస్వీ, (మూడవ తరగతి) జి. దుర్గా దీక్షిత( రెండవ తరగతి) ఖమ్మం జిల్లా స్థాయి లో (ఆదివారం 03/08/25) జరిగిన కరాటే మరియు ఫైటింగ్ పోటీలో పాల్గొని బహుమతులు సాధించటం జరిగింది. భానోత్. మనస్వి ఫైటింగ్ విభాగంలో ల మొదటి బహుమతి గోల్డ్ మెడల్ మరియు కరాటే విభాగం లో రెండవ బహుమతి వెండి మెడల్ ను సాధించటం జరిగింది.అలాగే జి. మనస్వి ఫైటింగ్ విభాగం లో ఫస్ట్ ప్రైజ్ గోల్డ్ మెడల్ ను అండ్ కరాటే విభాగం లో సెకండ్ ప్రైజ్ వెండి మెడల్ ను సాధించటం జరిగింది..అలాగే మా పాఠశాల మరోక విద్యార్థి ని అయినా జి. దుర్గా దీక్షిత కరాటే విభాగంలో మూడవ బహుమతి కాంస్య పతకం సాధించటం జరిగింది. అందుకు గాను పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు. మరియు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి వాణి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది.

# వనజీవి జానమ్మను పరామర్శించిన శాలివాహన వెల్ఫేర్ సొసైటీ నాయకులు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

టీవల స్వల్ప అస్వస్థతకు గురైన వనజీవి రామయ్య సతీమణి జానమ్మను శాలి వాహన వెల్ఫేర్ సొసైటీ బాధ్యులు రెడ్డిపల్లె లో వారి ఇంటి వద్ద పరామర్శించడం జరిగింది ఇటీవల జరిగిన శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావలసిన జానమ్మ స్వల్ప అస్వస్థతకు గురై రాలేకపోయిన కారణంగా వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని పరామర్శించి మందుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకోవాలని కోరుకోవడమైనది కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ. అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ జనరల్ సెక్రెటరీ ఇలాసాగరపు ప్రసాద్ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ కార్యవర్గ సభ్యులు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ బాధ్యులు కాంపాటి హనుమంతరావు గుమ్మడిల్లి సైదారావు కొత్తపల్లి సర్వయ్య రాచర్ల రాజు పోరళ్ళ కృష్ణ శేషి తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలంటే ప్రజలకోసం నిలబడటం... ప్రజలకోసం కలబడటం

**-బోడేపూడి స్ఫూర్తితో నూతన తీరాన్ని సృష్టించాలి ,-నేటి తరానికి విలువలతో కూడిన రాజకీయాలు అందించాలి, -సిపిఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేనిసుదర్శన రావు,-గండగలపాడులో ఘనంగా బోడేపూడి 28వ వర్ధంతి సభ**

వైరా సూర్య మేజర్ న్యూస్

రాజకీయాలంటే అధికారం, పదవులు, డబ్బులు సంపాదించడం కాదని, ఎర్రజెండా రాజకీయాలంటే ప్రజల కోసం నిలబడటం, ప్రజల సమస్యలపై కలబడటం, వ్యవస్థ మార్పు కోసం, ఎర్రజెండా రాజ్యం కోసం త్యాగాలు చేయడమేనని బోడేపూడి విలువలతో కూడిన రాజకీయాలు చేశారని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. బోడేపూడి స్వగ్రామం గండగలపాడు గ్రామంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మార్క్సిస్టు ఉద్యమ నిర్మాత, ప్రజా నాయకుడు, ఆదర్శ రాజకీయ వేత్త, రైతు బాంధవుడు అమరజీవి కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు 28వ వర్ధంతి సభ పార్టీ వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బోడేపూడి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పూలమాల వేశారు. బోడేపూడి స్థూపం వద్ద పార్టీ జెండాను జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు ఎగురవేశారు. అనంతరం పోతినేని సుదర్శన్ రావు, బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ పోరాటాలను, బాధ్యతలను బోడేపూడి నిర్వహించారని గుర్తుచేశారు. సిద్ధాంత నిబద్ధత, పార్టీ పట్ల బాధ్యతతో విలువైన రాజకీయాలని అనుసరించారని తెలిపారు. నీతి, నిజాయితీ, నిబద్ధత,



అంకితభావం, లౌక్యంతో కూడిన బహుముఖ పాత్రలను పోషించిన బోడేపూడిని ఆదర్శంగా తీసుకొని కొత్త తరాన్ని సృష్టించాల్సిన బాధ్యత, నేటి తరానికి విలువలతో కూడిన రాజకీయాలను అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. జీవితాంతం ప్రజలను అంటిపెట్టుకుని ఉన్న బోడేపూడి ఆదర్శాలను ముందుకు తీసుకు పోవడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సీనియర్ నాయకులు షేక్ జమాల్ సాహెబ్, మల్లెంపాటి రామారావు, గుమ్మా నరసింహారావు, కామినేని రవి, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, పాపకంటి రాంబాబు, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, ఇమ్మడి వీరభద్రం, కంసాని మల్లికాంబ, కిన్నెర మోతియా పల్లెబోయిన కృష్ణ, గుద్ద లక్ష్మయ్య, చిత్తారు మురళి, బొల్లెపోవు తిరుపతిరావు, బల్లెపోగు శ్రీనివాసరావు, మోటపోతుల వెంకటేశ్వరరావు, వడ్లమూడి మధు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పై కేంద్రం మొద్దు నిద్ర

**-తెలంగాణ కాంగ్రెస్ నేతల విమర్శ, -ఢిల్లీలో నిరసన**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

బిసి రిజర్వేషన్ పై కేంద్రం మొద్దు నిద్ర వీడాలని ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు.దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంట్లో వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నిరసన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను అమలు చేయాలని పెద్ద ఎత్తున ఈ రోజు దేశ రాజధానిలో పార్లమెంట్లో వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు వెళ్లడం జరిగింది దాంట్లో భాగంగా ఈరోజు ఉదయం తెలంగాణ భవన్ నందు పత్రిక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఈ దేశంలో రాహుల్ గాంధీ అనేకమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ రిజర్వేషన్ కుల గణన చేయాలని పార్లమెంట్లో పబ్లిక్ మీటింగ్లలో కోరడం జరిగింది దాంట్లో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రాగానే రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని అమలుపరుస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరుస్తూ ఆర్డినెన్సు తీసుకువచ్చి బీసీల వెంట నిలబడ్డ రాష్ట్ర ప్రభుత్వం ఇది కేంద్ర ప్రభుత్వంతో ముడిపడి ఉన్న విషయం కాబట్టి పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ నిమిత్తం బిల్లును పంపిస్తే దాన్ని అమలుపరచకుండా కాలయాపన చేస్తుందనీ ఖచ్చితంగా బీసీలకు న్యాయం జరగాలని బీసీ బిల్లును పార్లమెంట్లో ఆమోదింపజేసి బీసీలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ప్రవర్తిస్తుందనీ దాంట్లో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ఢిల్లీ బాట పట్టడం జరిగిందన్నారు.నేడు పార్లమెంట్లో వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని, రేపు జంతర్ మంతర్ లో ధర్నా చేపట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీలకు న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ పోరాటం ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ.... ఈ



దేశంలో ఖచ్చితంగా బీసీలకు న్యాయం జరగాలనీ న్యాయం జరిగే దాంట్లో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి క్యాబినెట్ సమావేశం నిర్వహించి తెలంగాణలో బీసీలకు న్యాయం జరగాలంటే 42 శాతం రిజర్వేషన్ను అమలు చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్డినెన్స్ తీసుకొచ్చి గవర్నర్ కు పంపించడం జరిగిందన్నారు. గవర్నర్ ఆమోదం తెలపకుండా కాలయాపన చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆడిస్తున్న ఆటలో గవర్నర్ కీలుబొమ్మగా మారి బీసీ రిజర్వేషన్ను అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఖచ్చితంగా బీసీ రిజర్వేషన్ జరగాలనిబీసీలకు న్యాయం జరగాలి బీసీలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంటే కేంద్ర ప్రభుత్వం బిజెపి మోడీ విధానాలు పరిపాలన విధానం బీసీలను అడ్డుకునే విధానం ఇది శోచనీయం కాదని భావించి దేశ రాజధాని లో జంతర్ మంతర్ లో రాస్తారోకో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని మేము అందరం ఇక్కడికి చేరుకున్నామన్నారు.పెద్దలు రాహుల్ గాంధీ పాదయాత్రలో అనేకమార్లు బీసీలకు ఖచ్చితంగా ఆదుకోవాలని వారికి న్యాయం చేయాలని ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఈ ఉద్యమాన్ని తలపెట్టారు. ఖచ్చితంగా బీసీ సాధన కోసం మేమంతా పోరాడి బీసీలకు న్యాయం జరిగే వరకూ వారు వెన్నంటే ఉంటామని తెలియజేసారు .బీజేపీ మోడీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై చిన్న చూపు చూస్తూ నిధులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారనీ అది ప్రజలు గమనిస్తున్నారనీ ఖచ్చితంగా బీసీలకు న్యాయం జరిగే వరకూ మేమంతా పోరాడుతామని బీసీల వెంట ఉంటామని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ నాయకులు వనం ప్రదీప్ చక్రవర్తి(బాబు),జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జల వెంకన్న, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,గజ్జి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) – ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో జరుగుతున్న చెట్లు తొలగింపు, పరిసరాల క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఆవరణలో నిర్మించబోవు భవనాల, కంప్యూటర్ ల్యాబ్లు, తరగతి గదులు వాటికి అనుగుణంగా ప్రదేశాన్ని చదును చేయాలని సూచించారు. యూనివర్సిటీ ఆవరణలో ఖాళీ ప్రదేశంలో విస్తృతంగా ప్లాంటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే పనస, టెకోమో, తెల్ల గన్నేరు మరియు మందారం మొక్కలను విస్తృతంగా నాటాలని ఆదేశించారు. యూనివర్సిటీ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత,ఇంజనీరింగ్ సిబ్బంది, యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) – జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమాంద్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసే ఈ ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వాలన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. పాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ స్పందన, డాక్టర్ మధురం, డాక్టర్ భూపాల్ రెడ్డి, ఎండి ఫయాజుద్దీన్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుబోస్ కళాశాల విద్యార్థినికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగములు



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) – స్థానిక అనుబోస్ కళాశాల లో చదువుకున్న బానోత్ సుస్మిత కు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ లో మానేజ్మెంట్ ట్రైనీ (పే స్కేల్ రూ 83000/–) రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన టీ.ఎస్. ఎన్.పి.డి.సి. ఎల్.లో సబ్ – ఇంజనీర్గా ఉద్యోగం వచ్చినందుకు కళాశాల తరపున చైర్మన్ భరత్ కృష్ణ, ప్రిన్సిపాల్ యెస్. వి.సుబ్బారావు, బి.రవి, వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకన్న హర్షం వ్యక్తం చేసారు. కళాశాలలో చదివిన సుస్మిత తనకు వచ్చిన ఈ ప్రభుత్వ ఉద్యోగం తెలపడానికి తన తల్లి తండ్రులతో కళాశాలకు విచ్చేసి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ భరత్ కృష్ణ మాట్లాడుతూ ఈ రోజుల్లో గవర్నమెంట్ ఉద్యోగం దొరకటం చాలాకష్టం చాలా బాగా చదివి ఉన్న కాంపిటీషన్ లో నెగ్గుకు రావడం అనేది చాలా కష్టమైన టాస్క్ ఇటువంటి పరిస్థితుల్లో సుస్మిత ప్రభుత్వ ఉద్యోగం సంపాదించటం చాల సంతోషంగా ఉందని ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు సుస్మిత మంచి స్ఫూర్తి గా తీసుకొని వారి వారి భవిష్యత్తును గొప్పగా తీర్చి దిద్దుకోవాలని వారి తల్లి తండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు.

## మంజులను మానవత్వంతో ఆదుకోండి

### కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)– తెలంగాణ ఆత్మ గౌరవాన్ని చాటుతూ తనదైన శైలిలో మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన పిడిఎస్యు నాయకురాలు మంజులను తెలంగాణ ప్రజలు మానవత్వంతో ఆదుకోవాలని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి కోరారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో అనారోగ్యంతో మంచం పట్టిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు మంజులను ఆమె పరామర్శించి రూ .5000 ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎంతో చైతన్యవంతంగా విద్యార్థుల సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తూ మరొక పక్క స్వరాష్ట్రం కోసం నిరదించిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో మంజుల ఒక ప్రత్యేక పాత్ర పోషించిందని అన్నారు. ప్రస్తుతం ఆమె హృదయ కోశ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక మంచాన పడి ఆవేదన చెందుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు కళాకారులు మేధావులు మానవత్వం గల మనుషులు ఆమెకు ఆర్థిక చేయూతనిచ్చి ప్రాణ భిక్ష పెట్టాలని ప్రాదేపద్దారు. ప్రస్తుతం మంజుల భర్త కొండ జంపన్న ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఖర్చు పెట్టారని మెరుగైన వైద్య చికిత్సల కోసం ఆర్థిక స్తోమత లేక ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేసిన మంజుల దీనస్థితిని గమనించి ప్రతి ఒక్కరూ సాయం చేసేందుకు మానవత్వంతో ముందుకు రావాలని కోరారు. అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకొని కొల్లి ఫౌండేషన్ ద్వారా తనకు తోచిన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట ఫౌండేషన్ సభ్యులు గుగులోతు రుప్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు తక్షణమే విద్యా ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ కల్పించాలి



ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) – దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి బీసీలు అన్యాయానికి గురి అవుతూనే ఉన్నారని, ఇప్పటినుండి మంచి రోజులు వస్తున్నాయని ఆశపడుతున్న బీసీ విద్యార్థి, నిరుద్యోగులకు విద్యా ఉద్యోగాలలో 42% తక్షణమే కల్పించుటకు గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్ తేవాలని యంగ్ ఇండియా యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరి ఉమా శంకర్ అన్నారు. బీసీ విద్యార్థి నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే తక్షణ గవర్నర్ ఆర్డినెన్స్ మార్గమని ఆయన అన్నారు. విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు జరిగితే బీసీ లందరూ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుపుకోవాలి

### పాల్వంచ సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– ఇందిరమ్మ గృహాలు మంజూరు అయిన లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇండ్ల నిర్మాణాలు జరపాలని పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురంలో ఇందిరమ్మ గృహాలకు మార్కింగ్ ఇచ్చి పనుల ప్రారంభం సందర్భంగా కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలు 400 చదరపు అడుగుల వైశాల్యం పైన 600 చదరపు అడుగుల వైశాల్యం లోపల నిర్మాణం చేసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి 10 ట్రిప్పులు ఇసుకకు కూపన్లు ఉచితంగా ఇస్తారన్నారు. జగన్నాథపురం పంచాయతీకి 29 గృహాలు మంజూరు అయ్యాయని లబ్దిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మండల పంచాయతీ అధికారి వై చెన్నకేశ్వర రావు, హౌసింగ్ ఏఈ సిహెచ్ రమేష్, బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న ఆర్టిఏ నెంబర్ బాదర్ల జోషి కుమార్, మాజీ జడ్పిటిసి మాలోతు నందా నాయక్ కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, బానోత్ బాలాజీ, బానోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు




గుండాల, సూర్య(మేజర్న్యూస్)– కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా అమలవున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో విశిష్ట సేవలందించిన గుండాల వైద్యాధికారితో పాటు పలువురు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా మంగళవారం ప్రశంసా పత్రాలు తీసుకున్నారు. గుండాల ప్రభుత్వ వైద్యాధికారి మనీష్ రెడ్డి, నలుగురు ఏఎన్ఎంలు, ఆశాలు, పలువురు అంగన్వాడీ టీచర్లు ఆయాలు అవార్డులను అందుకున్నారు. అవార్డులు అందుకున్నందుకు గాను వీరిని మండల అధికారులు గ్రామస్తులు అభినందించారు. ఒకే కుటుంబం నుండి ఏఎన్ఎం గా, అంగన్వాడీ టీచర్గా, ఆశా కార్యకర్తగా ప్రశంసా పత్రాలు అందుకున్న జవ్వాజి అరుణ, జవ్వాజి పద్మ, జవ్వాజి జయలను స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

## మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంతరావును కలిసిన ఉద్యమ నేత ముళ్ళపూడి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మాజీ రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ నాయకులు విహెచ్ హనుమంతరావును ఢిల్లీ తెలంగాణ భవన్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఉద్యమ నేత, సేవ రత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సీనియర్ కాంగ్రెస్ నేత వీహెచ్ హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లారు. బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని ఆయనకు తెలిపారు. విహెచ్ ను కలిసిన వారిలో ముళ్ళపూడి తో పాటు జిసిసి అధ్యక్షులు మడకం రాజేష్, బీసీ సంఘం నాయకులు పరసా వెంకట్, అన్నపురెడ్డిపల్లి శివాలయం చైర్మన్ మల్లెల నరసింహారావు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డాక్టర్ సంఘమిత్రకు అవార్డు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఆళ్లపల్లి మండలంలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందజేస్తున్న డిడిఓ ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్రకు, మర్కోడ్ సబ్ సెంటర్ ఆశ కార్యకర్త భారతికి బుధవారం సంపూర్ణత అభ్యన్ డిస్టిక్ అవార్డు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అందుకు గాను మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతికి సంతాపం తెలిపిన నయీమ్ ఖురైషి సంతాపం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** ఆదివాసి ఉద్యమ నేత జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతి పట్ల రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురైషి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. జార?ండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలో,గిరిజన సమస్యల పరిష్కారంలో మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గురూజీ శిబు సోరెన్ అని కొనియాడారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ శిబు సోరెన్ తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు శిబు సోరెన్ మొదటి నుంచి మద్దతుగా నిలిచారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన బలమైన వాదన వినిపించారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారికి రాష్ట్రస్థాయి అవార్డు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కె.ఎం.తార. రాష్ట్రస్థాయి అవార్డు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. గుండాల మండలం సూపర్వైజర్లు ఖలీదా ,స్వరాజ్యలక్ష్మి ,అంగన్వాడీ టీచర్స్ పదిమందికి, అంగన్వాడీ హెల్పర్స్ కు పదిమందికి ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## మండల కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సభ

### రెండవసారి అధ్యక్ష కార్యదర్శులుగా వేల్పుల భాస్కర్, గుండేటి వెంకట రాములు



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సమావేశం ఐక్యవేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిధిగా అంబేద్కర్ వాది న్యాయవాది మారపాక రమేష్ పాల్గొని మాట్లాడుతూ, మండల స్థాయిలో ఐక్యవేదిక ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అని ,జాతి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించడం ఆనందదాయకమని, అంబేద్కర్ ఆలోచన విధానంలో కొనసాగుతూ రాజ్యాంగ రక్షణ కోసం మహనీయుల ఆశయ వ్యాప్తి కోసం కృషి చేయాలని, జాతి ఐక్యత కోసం మరింత పాటుపడాలని, సమాజంలో రాణించాలంటే తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలన్నారు. మాదిగ వనభోజనాల కన్వీనర్ చదలవాడ సూరి మాట్లాడుతూ సమాజంలో మాదిగ జాతిపై జరుగుతున్న వివక్షపై పోరాడాలని ,ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కాటూరి సంజీవరావు ,ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ ,అంకి శెట్టి రామకృష్ణ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు, సహాయ కార్యదర్శులు కేసు పాక వెంకటేశ్వర్లు గుండేటి ఆదినారాయణ ,గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, మురిపిటి రాములు,కోండ్రు వెంకటేశ్వర్లు ,కాకటి బాబు ,కత్తి కృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, మంద రాజు, గుండేటి రాములు, కాకటి తిరుపతయ్య, సిరికొండ ప్రసాద్ , దంసలపూడి నాగరాజు, మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు, వేల్పుల రాజు, గంగపురి వెంకటేశ్వర్లు, శీల పోగు సురేష్ ,బొజ్జ జాను, గార్ల రవి ,గుండేటి బాలకృష్ణ కాకాటి నరసింహారావు, చర్ల అమృతరావు ,బుట్టి శ్రీను ,చర్ల నవీన్, గార్ల రాజు ,తాళ్లూరి స్వామి దాసు, గుండేటి నాగరాజు ,దామెర్ల తేజ, మంద చంటి ,ఈట వెంకట సాయి, కేసు పాక శ్రీను ,ఇనపనూరి రమేష్, మురిపిటి నాగయ్య ,బుట్టి శ్రీను, సుధాకర్ ,నరసింహారావు, శివ, వేల్పుల సంతోష్, కుక్క ముడి ప్రసాద్, తేలూరి ఉదయ్, గుర్రం పవన్ ,కత్తి మనోజ్ ,కవులూరు జగన్ కుక్క ముడి జగదీష్, సాత్విక్, కుక్క ముడి ముత్తయ్య, కత్తి తిరుపతిరావు పెదమర్తి శేషు, పాల్గొన్నారు

## పి.వి.ఎన్ కాలనీలో కార్ షెడ్ నిర్మాణాలు చేపట్టాలి

### జి.ఎం కు వినతిపత్రం అందజేసిన రజాక్...



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సత్తుపల్లిలో ఉద్యోగుల నివసిస్తున్న పి.వి.ఎన్ సెంటర్ కాలనీలో ఉన్న ఎం.డి బ్లాక్ కోటర్స్, ఎం.సి బ్లాక్ కోటర్స్ లకు ఉద్యోగుల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవడానికి అనుకూలంగా షెడ్ నిర్మాణాలు చేపట్టాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కోరారు. ఈమేరకు రజాక్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు మంగళవారం జనరల్ మేనేజర్ శాలెం రాజు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ కాలనీలో ఇతర మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. అదేవిధంగా జే.వి.ఆర్ ఓసీపీలో దుర్గాదేవి అమ్మవారి ఆలయంకు దగ్గరలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించే విధంగా షెడ్ నిర్మాణం చేపట్టాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ ను కోరడం జరిగిందని తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన జనరల్ మేనేజర్ షలెం రాజు సంబంధిత అధికారులకు ఆదేశాలు పంపిస్తారని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తీగల క్రాంతికుమార్, పోశం శ్రీనివాస్, అశ్వక్, మల్లారపు కొమరయ్య, సీతారామరాజు, రామారావు ( ఫిట్ సెక్రటరీ, జె.వి.ఆర్ ఓసి) , బాలాజీ ( ఫిట్ సెక్రట , కిష్టారం ఓసీ), పోగుల నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి) కోటి, రమేష్, నవీన్, రామకృష్ణ, అఫ్రోజ్, రత్నాకర్, పొట్టి కిరణ్, దావూద్ , మోహన్, గుమ్మడి వెంకటేశ్వర్లు, సందీప్, రాజశేఖర్, ఈశ్వర్, హరికుమార్, షట్రక్ బాబు , రాజేందర్, ఇక్బాల్, శ్రీను, మురళి, తిరుపతి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు 9వ వర్ధంతి






**లక్ష్మీదేవిపల్లి.సూర్య (మేజర్ న్యూస్)–** మాజీ మంత్రి, లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు 9వ వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీ పంచాయితీ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోనేరు పూర్ణచంద్రరావు సతీమణి సీనియర్ లయన్ కోనేరు పద్మ పాల్గొని మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు సేవలు వెలకట్టలేని వారికి ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా కోనేరు ట్రస్ట్ అధినేత,కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి లయన్ కోనేరు పూర్ణచందర్రావు(పెద్దబాబు) సెవెన్ హిల్స్ ప్రాంతంలో గల వారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ లయన్స్ క్లబ్ సభ్యులు మొరిశెట్టి మోహన్ రావు , కోనేరు నాగేశ్వరావు, మైనేని మోహన్ రావు, కూర శ్రీధర్, చెరుకు శ్రీనివాస్, శ్రీశైలం, జయ కుమార్, పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో కాలువ నిర్మాణ పనులను ప్రారంభించిన మాచర్ల



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం నగరపాలక సంస్థలోని గొల్లగూడెం ఏరియాలో సిపిఐ మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ మంగళవారం కాలువ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాచర్ల మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వార్డు ప్రజలకు కాలువ లేనందున శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో కాలువ పనులను పారరంభించినట్లు తెలిపారు. ప్రజల బాగోగులు ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఏ ఆపద వచ్చినా నేనున్నాను అంటూ ఎప్పటికప్పుడు ప్రజల ఆధార అభిమానాలు పొందుతున్న ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బొగ్గు ఉత్పత్తి రేసులో కాంట్రాక్టీకరణను వేగంగా పెంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**సంస్థ మానుగడపై మేఘాంధకారం**

**రాజీలేని దీర్ఘకాలిక పోరాటం**

**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్**





**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు ఏరియాలోని పికేఓసిపి –2 లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏరియా ఉపాధ్యక్షుడు బి.కిషన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు పి. మాధవ నాయక్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుంటే, విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు అత్యవసరమైన ఇంధనమని తెలిపారు. అయినప్పటికీ, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంస్థల యాజమాన్యాలు రెగ్యులర్ నియామకాలను తగ్గించి, కాంట్రాక్టర్లపై అధికంగా ఆధారపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గుతూ ఉండగా, రిటైర్డ్ ఉద్యోగుల స్థానాలను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం కొనసాగుతుందని విమర్శించారు. కనీస వేతనాలు, భద్రతా ప్రమాణాలు, వైద్య సదుపాయాలు, వసతి వంటి మౌలిక హక్కులు లేని పరిస్థితుల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తున్నారని అన్నారు.ప్రస్తుతం సింగరేణిలో 70% ఉత్పత్తి కాంట్రాక్టుల ఆధారంగా జరుగుతుండగా, కోల్ ఇండియాలో ఈ శాతం 80కి పెరిగిందని వివరించారు. గతంలో సింగరేణిలో 1.3 లక్షల ఉద్యోగులతో 25%–%30 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగితే, ప్రస్తుతం కేవలం 39,000 ఉద్యోగులతో 70 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా, కోల్ ఇండియాలో 6.5 లక్షల మంది ఉద్యోగులతో 450 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేసేవారుబీ ప్రస్తుతం మాత్రం కేవలం 2 లక్షల మందితోనే 800 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది.ఉత్పత్తి పెరుగుతోంది కానీ ఉద్యోగాలు మాత్రం గణనీయంగా తగ్గిపోతున్నాయన్నారు. అలాగే, గుర్తింపు సంఘాల చిత్తశుద్ధి లేని వ్యవహారం, రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థ ఆర్థికంగా బలహీనపడుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.26,వేల కోట్లు బకాయిలుగా ఉండగా, ప్రస్తుత ప్రభుత్వ కాలంలో ఈ మొత్తం రూ.39,661.57 కోట్లకు చేరుకుందని తెలిపారు. ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సంస్థ భవిష్యత్తులో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు ఉద్యమ కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ప్రతి కార్మికుడు చైతన్యంతో పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బి. కిషన్, నరేష్, ఉట్ల గణేష్, అలీ ప్రకాష్, సత్యనారాయణ, రంజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ముర్రిపాలు బిడ్డకు శ్రేష్టం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని సులానగర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో తల్లి ముర్రిపాల బిడ్డకు శ్రేష్టమని వైద్యులు మంగళవారం తల్లులకు తెలిపారు. తల్లి పాల వారోత్సవాలు భాగంగాను లానగర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను టేకులపల్లి ఐసిడిఎస్ పర్యవేక్షకులు సందర్శించి పలు విషయాలు, గర్భిణీలకు తెలియజేసినట్లు తెలిపారు. తల్లులకి ముర్రిపాలు ప్రాముఖ్యత, తల్లిపాలు కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల, బిడ్డ కలిగే లాభాలు, తల్లి కలిగే లాభాల గురించి వివరించారు.అనంతరం గర్భిణీలు, బాలింతలకు బ్రెడ్లు ,పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దినేష్, స్టాఫ్ నర్స్, సిడిపిఓ .కె.ఎం.తార, సూపర్వైజర్లు నిర్మల, లక్ష్మీ, అనురాధ, యశోద, అంగన్ వాడి టీచర్స్, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

# గ్రామాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** నూతనంగా మంజూరు అయిన బ్రిడ్జిలకు సంబంధించిన గ్రామాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సోదరుడు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం.సురేందర్ మంగళవారం సందర్శించారు. .టేకులపల్లి మండలంలోని కిష్టారం , జంగాలపల్లి, రాంపురం, పాత తండా,పెట్రాం చెలక, గ్రామాలకు సంబంధించిన నూతన బ్రిడ్జిలు, తావుర్యతండ నుండి తడికలపూడి వరకు బిటి రోడ్డు ను పరిశీలించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అందరూ ఒక తాటిమీద ఉండి, అత్యధిక స్థానాలు గెలిపించే విధంగా నాయకులు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లోని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.బి. దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, పోశాలు, భద్రు, సరోజినీ,నవీన్, నాని, బిక్కు లాల్, ముచ్చా సుధాకర్,మాజీ ఎంపీటీసీ శంకర్, బన్సీ, కోటి, విజయ్,బెంజ్ రావు,బొల్లు కృష్ణ, చింత రాంబాబు, కొర్స దేవరాజు, జోగ లక్ష్మణ్, మంగయ్య, భద్రయ్య, చింత సురేష్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ కోరారు. మంగళవారం కొత్తగూడెం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఆదివాసి దినోత్సవం నిర్వహించబడుతుందని, ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్య రాజ్య సమితి ప్రకటించిందని అన్నారు.1982, ఆగస్టు 9న జెనివాలో అటవి వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్ల సమావేశం జరిగిందని తెలియజేశారు.ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారని, ఆదివాసీల కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్య రాజ్య సమితిని కమిటీ కోరగా, ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్య సమితి ఆమోదం తెలిపిందని తెలిపారు.ఈ కమిటీ 1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆదివాసి హక్కుల కోసం భారతదేశంలో ఎన్నో చట్టాలున్నప్పటికీ ఆదివాసి గిరిజన ప్రజలపై ఎన్నో దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఆదివాసీల పైన మైనార్టీ మతస్తులపైన అనేక దాడులకు పూనుకుంటుందని ఆరోపించారు. మణిపూర్ రాష్ట్రంలో రెండు గిరిజన తెగల మధ్య చిచ్చు రేపి బిజెపి ప్రభుత్వం చలి మంటలు కాసుకున్నదని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో పోడు సాగుదారులపై దాడులను నిలుపుదల చేయాలని అటవీ హక్కుల చట్ట ప్రకారం అర్హులైన వారందరికీ పట్టా హక్కులు కల్పించాలని కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, పెద్దబోయిన సతీష్, మేదుదల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వాసిరెడ్డి మురళిని సన్మానించిన గ్రామపంచాయతీ సిబ్బంది



**చుంచుపల్లి, సూర్య(మేజర్న్యూస్)–** మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏఐటీయూసీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దుంపల అమర్నాథ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిపిఐ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళిని గ్రామపంచాయతీ సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన పై నమ్మకంతో సిపిఐ పార్టీ నన్ను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకోవటం సంతోషకరమని, పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ప్రజల్లోకి ఎమ్మెల్యే నిర్వహించు అభివృద్ధి కార్యక్రమాలని వివరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు గుత్తుల సత్యనారాయణ, కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ బాబ్జి, రామకృష్ణ, దుంపల మేఘన, కిషోర్, సురేష్, శ్రీను, మంజుల , షరీఫ్, వంశీ, గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# విద్యానగర్ గ్రామపంచాయతీని సందర్శించిన ట్రైనీ కలెక్టర్





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని విద్య నగర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ మంగళవారం సందర్శించారు. ఎంపీడీవో సుభాషిని, సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ట్రైనీ కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామ పంచాయతీ విధి విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ నర్సరీ, స్మశాన వాటిక లను సందర్శించారు. అలాగే డ్వాక్రా సంఘాల మహిళలను కలిసి డ్వాక్రా సంఘాల ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్లను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి,అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు, మరియు గర్భిణీ స్త్రీలకు ఏ విధానంలో గుడ్లు, పౌష్టిక ఆహారం ఇస్తున్నారో ఎలాంటి సూచనలు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుభాషిని, మండల సిపిఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి, విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రవికుమార్, రామకృష్ణ, అమర్, బోసు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు వర్చువల్ అవగాహన సదస్సుకు హాజరైన కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)– కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న కుట్రను, ప్రాజెక్టు గురించి వాస్తవాలను మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ శ్రేణులకు వివరించారు. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వర్చువల్ అవగాహన సదస్సుకు పార్టీ శ్రేణులతో కలిసి కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, బాబా, నాగరాజు, బన్ను యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించాలి..

## యూఎస్‌పిసి డిమాండ్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పిసి) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్, టిపిటిఎఫ్ సంఘాలు సంఘాల పాల్గొనడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం నకు వీ వరలక్ష్మి హరిలాల్ అధ్యక్ష వర్గంగా ఉండి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు టీఎస్ యుటిఎఫ్ నుండి ఎం వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ నుండి బి రాజు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని, అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని, 5571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని, బిఈడి అర్హత కలిగిన వారికి కూడా ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలుగా పదోన్నతి కల్పించాలని, 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం చెల్లించాలని కోరారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివేదిక తెప్పించుకొని జూలై 1 నుండి అమలు చేయాలని, జీవో 25న సవరించి ప్రాథమిక పాఠశాలలో ప్రతి 40 మందికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రమోషన్స్ సందర్భంగా ఉన్నటువంటి అన్ని ఖాళీలను ప్రదర్శించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి సమస్యల మెమోరాండం కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు టీఎస్ యుటిఎఫ్ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎం రాజయ్య వి వరలక్ష్మి, జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కృష్ణ, జిల్లా కార్యదర్శులు ఆర్ రమేష్ కుమార్, ఎస్ విజయ్ కుమార్, బి రాంబాబు, బి రాము, ఎస్కే పాషా, ఆశాలత, సత్య, టిపిటిఎఫ్ సంఘం నుండి జిల్లా అధ్యక్షులు బి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి హరిలాల్, గంగరాజు, హనుమంతు, ఉమాదేవి, ఆసియా సుల్తానా, రామ్‌చంద్, నరసయ్య, రామరాజు, మాధవరెడ్డితదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టియుసి నాయకుల అత్యవసర సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పలు అంశాలపై గోదావరిఖనిలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో తీర్మానించిన అంశాలను కొత్తగూడెం ఏరియా నాయకులకు తెలియజేసారు. అందులో ముఖ్యంగా కారుణ్య నియమకాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు కొన్ని నెలలుగా అన్ఫిట్ చేయకుం డా డ్యూటీ లేక కుటుంబాన్ని పోషించలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులకు మరోసారి బోర్డులో అవకాశం కల్పించాలని, సొంత ఇంటి కల, పెర్క్స్ పై ఆదాయపన్ను రాయితీ, సూటబుల్ జాబ్ ఇతర పలు సమస్యలపై చర్చించారని తెలియజేశారు. సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల ఏడో తారీఖున మైన్స్, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 14 వ తారీకు రోజున జి.ఎం కార్యాలయం ముట్టడికి ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. కార్మికుల పక్షాన ఎల్లప్పుడు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, సెంట్రల్ మరియు బ్రాంచ్ నాయకులు జీదుల రాజేశ్వర్రావు, మేంగాని అశోక్, మల్లారపు కొమరయ్య , సీతారామరాజు, ట్రెజరర్ భీముడు,ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య గోపి కుమార్ స్వామి,ఎండి సత్తార్ పాషా, కే నట్రాజ్, మోహన్ రెడ్డి, డి శంకర్ బాబు సిహెచ్ సాగర్, మల్లికార్జున్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘవిర ఐమంత్స్, బి వెంకటస్వామి,వై శంకర్, చందులాల్, బింగి గోపాల్, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ, జడల చంద్రశేఖర్, భాను కమల్, కే కుమార్, క్రాంతి కుమార్, టి రమేష్, పి కృష్ణ, వల్లాల సాంబశివరావు, కొమ్ము సాంబయ్య, లక్ష్మీనారాయణ కోరి, బండి సంపత్, దేవిడ్ రాజ్, లెనిన్ బాబు, అమర్ లాల్, వేణుగోపాల్, మంగ రమేష్, ఐఎన్టియుసి వివిధ కమిటీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 9న ప్రపంచ ఆదివాసి పోరాట దినోత్సవ సదస్సును జయప్రదం చేయండి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ప్రపంచ ఆదివాసి పోరాట దినోత్సవ సభను ఈనెల 9న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కొమరం సత్యనారాయణ తెలిపారు. మంగళవారం కొత్తగూడెం జిల్లా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఉప్పర బోయిన రామ్మూర్తి అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కొమరం సత్యనారాయణ మాట్లాడారు. నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా మొక్కలు నాటుతూ అడవి ప్రాంతంలో బతికే అటువంటి గిరిజనులపై దమనకాండను కొనసాగిస్తున్నారన్నారు. వన్ ఆఫ్ సెవెంటీ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కుల్ని కాలరాస్తూ గిరిజనుల చేతుల్లోని భూములను లాక్కుంటున్నారని విమర్శించారు. అలాగే నేడు మధ్యభారతం లో ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసి గూడాల కింద ఉన్నటువంటి భూముల్లోని ఖనిజ సంపదను దోపిడీ చేయడానికి బడా కార్పొరేట్ కంపెనీలకు ఆ భూములను అప్పచెప్పడానికి మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసి ప్రజలను ఎన్కౌంటర్ల పేరా హత్యగావిస్తున్నారని దీనిని పౌర సమాజమంతా ఖండించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గ్రామ సభలో అనుమతి లేకుండా అటవీ భూములను కార్పొరేట్ మైనింగ్ కంపెనీలకు టైగర్ జోన్లకు ఫార్మా కంపెనీలకు ఫీల్డ్ ఫైరింగ్ లకు కేటాయించొద్దని డిమాండ్ చేశారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న ఆదివాసి గిరిజన ప్రజలపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆక్రమణలు తక్షణమే నిలిపివేయాలని నిలిపివేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిల్ బికేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు మల్లూరు సుగుణ, వీరమల్ల ఉమా, పద్మ ఐఎఫ్టియు జిల్లా నాయకులు వీరమల్ల మల్లయ్య, కిషన్. పి వై ఎల్ జిల్లా నాయకులు బానోత్ రాజేష్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి గణేష్, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కాంట్రాక్టర్ సూపర్వైజర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా బి మల్సూర్, ప్రధాన కార్యదర్శిగా కె విజయ కృష్ణ**

**సూపర్వైజర్స్‌కి ఉద్యోగ భద్రత కల్పించాలి**

**ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్**







కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి ఆల్ డిపార్ట్మెంట్స్ కాంట్రాక్టు సూపర్వైజర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం కొత్తగూడెంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కేదబ్బు కృష్ణ పర్ ల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా బి మల్సూర్, ప్రధాన కార్యదర్శిగా కె విజయకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా బి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా రాము, కోశాధికారిగా కే సుజాత ఎన్నిక అయ్యారు. మిగిలిన సూపర్వైజర్లందరూ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఆల్ డిపార్ట్మెంట్స్ కాంట్రాక్టు సూపర్వైజర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనేక సందర్భాలలో జరిగే తప్పులకు సూపర్వైజర్లనే బాధ్యుల చేయడం సరికాదన్నారు. ఇదే పని మీద ఆధారపడుతున్న వారి కుటుంబాలు ఆవేదన చెందకుండా, ఆర్థిక ఇబ్బందులు పడకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సూపర్వైజర్ లను అనేకమంది ఒత్తిడిలకు గురిచేసి బెదిరింపులకు పాల్పడే విషయాలపై, తప్పుడు ఫిర్యాదులపై సింగరేణి యాజమాన్యం తొందరపడి నిర్ణయాలు తీసుకోరాదని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో వేతనాల పెంపుదల కోసం, ఉద్యోగ భద్రత కోసం, సూపర్వైజర్ అలవెన్స్ ల కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ యూనియన్ నాయకులు బి సత్యనారాయణ, జె పాషా, రవిరాజ్, లక్ష్మీనారాయణ, సందీప్ కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

# వర్గ పోరాటాలు నిర్మించడమే బోడేపుడికి ఘనమైన నివాళి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) –** దోపిడీకి వ్యతిరేకంగా వర్గ రహిత సమాజం కోసం వర్గ పోరాటాల నిర్మించడమే బోడిపుడికి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మధిర మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఎం రాష్ట్ర నాయకులు బోడిపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి కార్యక్రమం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగింది. ముందుగా బోడిపూడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చిరు ప్రాయంలోనే పాలేరుగా జీవితం ప్రారంభించి, బడిపంతులుగా జీవితం కొనసాగించారన్నారు. కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రభావంతో ఎర్రజెండా చేత పట్టి కడవరకు ప్రజల గొంతుకై చట్ట సభలో మరియు ప్రజా పోరాటాలలో నిలిచాడని అన్నారు. ఉత్తర ప్రత్యుత్తరాలు చేరవేసే కొరియర్ భాధ్యత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సమయంలో నిర్వహించారనీ గుర్తుచేశారు. సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, శాసనసభ సిపిఎం పక్షనేతగా



బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాడని ఎన్నికలలో మూడు పర్యాయాలు ఓడినా,మూడు పర్యాయాలు వరుసగా గెలిచిన కుంగుబాటు, పొంగుబాటు లేని నికార్సయిన ఎర్రజెండా బిడ్డ బోడేపూడి అని కొనియాడారు.ప్రజా పోరాటాలు, కమ్యూనిస్టు ఉద్యమం సవాళ్ళు ఎదుర్కొంటున్న నేటి పరిస్థితుల్లో బోడేపూడి లాంటి కమ్యూనిస్టు యోధులు నాటి సామాజిక పరిస్థితులలో మార్పు కోసం, వర్గ, సామాజిక పోరాటాలు నిర్వహించి ప్రజల ఆదరణ పొందిన తీరు అధ్యయనం చేయాలనీ ఆయన నేటి తరానికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు వై వెంకటేశ్వరరావు, అభిమన్యు, సలీం, విజయమోహన్ సింగ్, రసూల్, బి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో పోషమ్మ గుడి పరిసరాలు డోజింగ్ చేయించిన మాజీ కౌన్సిలర్ స్వప్న

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలోని 19 వార్డు ఎమ్మార్వో ఆఫీస్ సమీపాన ఉన్నటువంటి పోచమ్మ తల్లి ఆలయం నందు వార్డు మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్నరంజిత్ వార్డుప్రజల విజ్ఞప్తి మేరకు డోజర్ తో క్లీనింగ్ చెపించడం జరిగింది. ఈ పారిశుద్ధ్య పనులను పత్తి స్వప్న దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి ఆచారంగా వస్తున్నటువంటి పోచమ్మ తల్లి గుడివద్దకు పట్టణంలోని 19, 20, 21, 22వ వార్డుప్రజలు నిరంతరం ప్రతి సంవత్సరం వచ్చి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి బోనాలు సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తుందని 19వ వార్డు మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న తెలియజేశారు. ఈ క్రమంలో గుడి పరిసరాల్లో చెత్త, పిచ్చి, ముళ్ళకంపలు పేరుకుపోయినందున భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. వార్డు ప్రజల విజ్ఞప్తి మేరకు తక్షణమే ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం



కనకయ్య దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే ఆలయం సమీపంలో పారిశుధ్య పరిరక్షణ చర్యలు చేపట్టి భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్కు సూచించారనీ పత్తి స్వప్న పేర్కొన్నారు. వార్డుప్రజలు సమస్యను తెలిజేసిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్ కు వార్డ్ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# నేడు మహావృక్షంగా మారిన నాటి జర్నలిజం

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** రాజకీయ చైతన్యం గల ఇల్లెందులో నాలుగు దశాబ్దాల క్రితం చిన్న మొక్కగా ఉన్న పాత్రికేయ రంగం నేడు మహావృక్షంగా మారిందని సీనియర్ జర్నలిస్ట్ యస్ వి సూర్యనారాయణ తెలిపారు.ఇల్లెందులో నాటి జర్నలిజానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను సూర్యనారాయణ తెలియజేసారు. 1984వ సంవత్సరంలో ఇక్కడ జర్నలిస్టులు ఎంతో కష్టపడి పనిచేసి స్తబ్ధతగా ఉన్న జర్నలిజానికి జీవం పోసారని, అప్పట్లోనే జర్నలిజం ప్రజల ఆదరణ పొందిందని ఆయన తెలిపారు. ఆ రోజుల్లో ఇక్కడ కేవలం ఐదుగురు జర్నలిస్టులే వుండేవారు. పట్టణంలో వార్తలను సేకరించడానికి ఎక్కడికి వెళ్ళాలన్నా జర్నలిస్టులు నడిచే వెళ్ళేవారు. ఎంతో కష్టపడి వార్తలను సేకరించి పోస్ట్ ద్వారా విజయవాడలోని దినపత్రికల ప్రచురణ కేంద్రాలకు పంపించేవారు. వార్తలను, ఫొటోలను పంపడానికి పోస్టాఫీస్ ప్రధాన ఆధారంగా ఉండేది. ఈ రోజు పంపించిన వార్త రేపు అందితే ఎల్లుండి పత్రికలలో వచ్చేది. ఈ ప్రాంతంలో అప్పట్లో ప్రింట్ మీడియాలో దినపత్రికలు ప్రజల విశేష ఆదరణను పొందాయి. దేశంలోగాని, రాష్ట్రంలోగాని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సంఘటనలను, విశేషాలను తెలుసుకోవడానికి తెలుగు దినపత్రికలు ప్రధాన ఆధారంగా ఉండేవి. పత్రికలపట్ల ప్రజలకు ఎంతో విశ్వసనీయత వుండేది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ఆ రోజులలో జర్నలిస్టులు ఎంతో ఐకమత్యంగా వుంటూ అంకితభావంతో విధులను నిర్వర్తించారు. అప్పట్లో జర్నలిస్టులకు ఎటువంటి సౌకర్యాలు లేవు. ఇక్కడ ప్రెస్ క్లబ్ లేదు. పత్రికా కార్యాలయాలు లేవు. కంప్యూటర్స్, టెలిప్రింటర్స్, స్కానర్స్ లేవు. జర్నలిస్టులకు బస్ పాస్లు లేవు. ప్రెస్మీట్స్ కూడా ఉండేవి కావు. వ్రాతపూర్వకంగా పత్రికా2 ప్రకటనలు ఇచ్చేవారు కూడా అరుదుగా వుండేవారు. 2 జర్నలిస్టులు స్వయంగా వివిధ శాఖల కార్యాలయాలకు వెళ్ళి వార్తలను సేకరించేవారు. సింగరేణి బొగ్గుగనులకు సంబంధించిన2 వార్తలతోపాటు రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు నిర్వహించే సమావేశాలు, ప్రదర్శనలకు సంబంధించిన వార్తలను సేకరించేవారు. ఈ ప్రాంతంలో పత్రికా స్వేచ్ఛ వుండేది. విధి నిర్వహణలో జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు వుండేవికావు. సమాజసేవలో జర్నలిస్టుల పాత్రను గుర్తించి ప్రజలు దినపత్రికలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చేవారు. జర్నలిస్టులను ఎంతో గౌరవించేవారు. దినపత్రికల పార్శిల్స్ను విజయవాడ నుండి డోర్నకల్ రైల్వేస్టేషన్కు పంపించేవారు. డోర్నకల్ నుండి సింగరేణి ప్యాసింజర్ ద్వారా ఆ పార్శిల్స్ ఇల్లెందులోని సింగరేణి కాలరీస్ ఎ రైల్వేస్టేషన్కు చేరేవి. అప్పట్లో ఇక్కడ కస్తూరి లక్ష్మీనరసింహం, ఎస్వి సూర్యనారాయణ, ఎంఎం ప్రకాశ్చు, వి పోశం, వై. వినయ్ కుమార్ జర్నలిస్టులుగా పనిచేసారు. ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా ఆనాడు జర్నలిజంను వృత్తిగా స్వీకరించి అంకితభావంతోను, నిజాయితీతోను విధులను నిర్వర్తించి సమాజ సేవ చేసిన జర్నలిస్టులను మనసారా అభినందిద్దాం.

### ఇల్లెందు జర్నలిజానికి ఆద్యుడు కస్తూరి

ఇల్లెందులో పత్రికా రంగంలో మొట్టమొదటి జర్నలిస్టుగా పనిచేసిన ఘనత శ్రీ కస్తూరి లక్ష్మీనరసింహంకు దక్కుతుంది. ఆయనను ఇక్కడ జర్నలిజానికి ఆద్యుడుగా పేర్కొనవచ్చు. ఎంతో కష్టపడి పనిచేసి సమాజానికి సేవలనందిస్తూ తోటి జర్నలిస్టులకు స్ఫూర్తిగా నిలిచిన జర్నలిస్టుగా లక్ష్మీనరసింహం చిరస్మరణీయులు. ఒక్కమాటలో చెప్పాలంటే ఇల్లెందులో జర్నలిజానికి పితామహుడుగా కస్తూరి లక్ష్మీనరసింహంను భావించవచ్చు.